జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం | 27 | జనవరి | 2025 ◆ పేజీలు : 17



## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

నల్లగొండ జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి చర్యలు

కలెక్టర్ ఇలా త్రిపాఠి

పోలీస్ పరేడ్ మైదానం, జిల్లా కలెక్టరేట్ లో జాతీయ పతాకం ఆవిష్కరణ

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించిన కలెక్టర్



2 లో...



## ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో...

# అర్హులకు మొండిచేయి

3 లో..

--పక్కా ఇండ్లు ఉన్న వారికే జాబితాలో చోటు

-పంచాయతీ కార్యదర్శుల ఇష్టారాజ్యంతో ప్రజా ప్రభుత్వానికి తప్పని ఇబ్బందులు

--గ్రామ సభల్లో రభస సృష్టించాలని కుట్ర చేసిన ప్రతిపక్షానికి తొత్తులుగా వ్యవహరించిన కొందరు అధికారులు

-- గతంలో చేసిన అక్రమాలను బయటపడతారేమోనని భయంతోనేనా.. ఈ గులాం(బీ) గిరి... !?

-- నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం ఎర్రగడ్డలగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు

గత 9 ఏళ్ల కేసీఆర్ పాలనలో అటకెక్కిన సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి శరవేగంగా ఆరు గ్యారెంటీ ల ద్వారా అమలు ప్రారంభించారు. దాంట్లో భాగంగానే జనవరి 26 నుండి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పట్టణాలు, గ్రామాలలో ఈనెల 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహించారు. గ్రామసభలు సజావుగా సాగుతున్న ఈ సమయంలో కొందరు గ్రామపంచాయతీ కార్యదర్శులు వ్యవహరించిన తీరు విస్మయాన్ని కలిగిస్తోంది.

◆ నల్లగొండ, ప్రజాజ్యోతి



## సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగుతాయి...

--లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలి

-- 6 నెలల్లో మంత్రి కోమటిరెడ్డి తో కలిసి గృహ ప్రవేశాలు

-- రేషన్ కార్డు మంజూరైన వారికి ప్రతినెల రేషన్

-- నేటి నుండి రైతు భరోసా కింద డబ్బుల జమ

--నల్గొండ జిల్లా నోడల్ అధికారి అనితా రామచంద్రన్

--గుండ్లపల్లి లో లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వుల అందజేత

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి, నల్గొండ జిల్లా నోడల్ అధికారి అనితా రామచంద్రన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన ఈ 4 పథకాల అమలులో భాగంగా ఆమె నల్గొండ జిల్లా నల్గొండ మండలం, గుండ్లపల్లి గ్రామంలో ఈ 4 పథకాల కింద లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులను అందజేశారు.115 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, మంజూరు ఉత్తర్వులను అందజేయగా, 90 మందికి రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా కింద 12మందికి,

మిగతా 2 లో...

## జాతీయ జెండాను ఆవిష్కరించని ఆర్సిఓ

సిసిఏ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు, సంఘసంస్కర్తలు, విద్యావేత్తలు

బాధ్యతలు మరిచిన అర్సిఓ ను వెంటనే సస్పెండ్ చేయాలి

జాతీయ జెండానే గౌరవవించని అర్సిఓ ప్రజలను ఎలా గౌరవిస్తుందని ముక్కు సుటి ప్రశ్న




2 లో...




ముగిసిన పాలకవర్గాల పదవీకాలం

ప్రత్యేక అధికారుల పాలనకు ప్రభుత్వం నిర్ణయం

ఉత్తర్వులు జారీ చేసిన ఆ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్

నల్గొండ జిల్లాలో నకరికల్ మినహాయించి మిగతా పురపాలికులకు అదనపు కలెక్టర్ కు బాధ్యతలు

## పురపాలికల పగ్గాలు ప్రత్యేకాధికారులకే

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

పురపాలికల పగ్గాలు ఇక ప్రత్యేకాధికారుల చేతుల్లోకి వెళ్లాయి. మున్సిపల్ పాలకవర్గాల పదవీ కాలం ఈ నెల 26 తో ముగిసింది. ప్రభుత్వ ఆదేశానుసారం ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ ఉత్తర్వులు జారీ చేసారు. నల్గొండ జిల్లాలో 8 పురపాలికలు నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, చండూరు, హాలియా, చిట్యాల, నందికొండ, నకిరేకల్ పురపాలికలో మొత్తం 190 వార్డులు ఉన్నాయి. అయితే నకరికల్ పురపాలిక మినహాయించి 7 పురపాలికలకు 22 జనవరి 20న ఎన్నికలు జరిగాయి. 25 ఓట్ల లెక్కింపు జరగగా 26 న పాలకవర్గాలు కొలువుదీరాయి. ఆదివారం తో పురపాలక సభ్యుల పదవీకాలం ముగిసింది. ఇప్పట్లో ఎన్నికలు జరిగే అవకాశం లేదు. ఇప్పటికే గ్రామపంచాయతీలు, మండల, జిల్లా పరిషత్ల సభ్యుల పదవీకాలం ముగిసి ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతున్న విషయం తెలిసిందే. పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు

మిగతా 3 లో...

# జాతీయ జెండాను ఆవిష్కరించని ఆర్సిఓ

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**

దేశవ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటున్న శుభ సందర్భంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని బీసీ గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించకుండా జాతీయ జెండాను, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఘోరంగా అవమానించారు. దీంతో జిల్లా ప్రజలు, సంఘసంస్కర్తలు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే నల్లగొండ జిల్లా కేంద్రంలోని బోయవాడ ప్రాంతంలో ఓ భవనం లో మూడు ప్రభుత్వ సంస్థ కార్యాలయాలు ఉన్నాయి. అందులో జిల్లా గనులు, భూగర్భ శాఖ, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంస్థ, బిసి గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ కార్యాలయం ఉన్నాయి. భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గనులు, భూగర్భ శాఖ కార్యాలయం, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కానీ ఒక్క బీసీ గురుకుల రీజినల్ కోఆర్డినేటర్ కార్యాలయం లో మాత్రం వేడుకలను నిర్వహించలేదు. జాతీయ జెండాను ఆవిష్కరించలేదు. మహనీయులకు నివాళులర్పించలేదు. జాతీయ జెండాను ఆవిష్కరించకపోవడం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కనీసం నివాళులు అర్పించకపోవడం పట్ల ప్రజలు మండిపడుతున్నారు. గణతంత్ర దినోత్సవం నాడు దేశవ్యాప్తంగా జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్న తరుణంలో బీసీ గురుకులాల కోఆర్డినేటర్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించాలన్న కనీస అవగాహన ఆ శాఖ జిల్లా అధికారి (ఆర్సిఓ)కి లేకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం అంటూ సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. జిల్లా స్థాయి అధికారి అయి ఉండి ఇంత నిర్లక్ష్యం చేస్తారా అంటూ జిల్లా ప్రజలు, సంఘసంస్కర్తలు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది ముమ్మాటికి జాతీయ జెండాను, మహనీయులను అవమానపరచడమేనని ఆర్సిఓను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. జాతీయ జెండాను గౌరవించడం తెలియని ఇలాంటి వారికి ఆర్సిఓ బాధ్యతలు ఇవ్వడం అవసరమా అంటూ ప్రశ్నిస్తున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను విధి గా నిర్వహించాలన్న ప్రభుత్వ నిబంధనలను ఆర్సిఓ తుంగలో తొక్కిరని వారు మండిపడుతున్నారు. జాతీయ జెండాను, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను అవమానపరిచిన ఆర్సిఓ పై జిల్లా యంత్రాంగం చట్ట పరమైన, శాఖ పరమైన (సి సి ఏ ) చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు, సంఘసంస్కర్తలు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘ నాయకులు, డిమాండ్ చేస్తున్నారు.

**కొసమెరుపు...**

గతంలో హైదరాబాదులోని ఓ ప్రాంతంలో ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వర్తించిన ఈ అధికారిని కార్యాలయ నిబంధనలను ఉల్లంఘించడమే కాకుండా అక్కడ ఉన్న సిబ్బందిని కూడా ఇబ్బందులకు గురి చేసి పలుమార్లు ఉన్నత స్థాయి అధికారులతో హెచ్చరికలు పొందింది. ఈ అధికారినిపై బదిలీ వేటు పడింది. అయినా కూడా మార్పు రాలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇలాంటి అధికారికి ఆర్సిఓ గా ఎఫ్ఏసి అదనపు బాధ్యతలను అప్పగించడం ఇటు సిసిఏ నిబంధనలకు, అటు చట్టపరంగా విరుద్ధం. ఇకనైనా ఉన్నతాధికారులు ఈ అధికారినిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం.

**మేడం ఈరోజు కార్యాలయనికి రాలేదు..**

ఆర్సిఓ కార్యాలయానికి వెళ్లగా అక్కడే ఉన్న ఓ వ్యక్తి మేడం ఇక్కడికి ఈరోజు రాలేదని సమాధానం ఇవ్వడం గమనార్హం.

**అందుబాటులోకి రాని ఆర్సిఓ..**

విషయంపై వివరణ కోరడానికి ఆర్సిఓ స్వప్నను ఉదయం సంప్రదించగా నేను కలెక్టర్ ఆఫీస్ లో ఉన్నాను. మళ్లీ ఫోన్ చేస్తానని కట్ చేశారు. తిరిగి సాయంత్రం ఎన్ని సార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదు.

# మేరు సంఘం ఘనంగా76 గణతంత్ర దినోత్సవ వేడుకలు

## ముఖ్యఅతిథి తహసిల్దార్

**రామన్నపేట జనవరి 26 (ప్రజా జ్యోతి)**



రామన్నపేట పట్టణ కేంద్రంలో మేరు సంఘం 76వ గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథి తాసిల్దార్ లాల్ బహదూర్ విచ్చేసి జెండా ఆవిష్కరణ చేయగా మేరు జిల్లా నాయకులు కొబ్బరి కాయ కొట్టి లవణం ఉపేందర్ మాట్లాడుతూ 2009 నుండి ఈరోజు వరకు జెండా పండుగ రోజున అల్పాహారాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన. మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులకు, వివిధ పార్టీల నాయకులకు, వివిధ కులాల పెద్దలకు ,మేరు కుల బంధువులకు, పత్రిక మిత్రులకు ,మేరు సంఘం జెండా పండుగకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
76వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ఇచ్చిన సందేశంలో ఆమె మాట్లాడుతూ నల్గొండ జిల్లా అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేపడుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రాష్ట్ర రోడ్డు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లాలోని శాసనసభ్యులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలందరి సహకారంతో జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వివిధ శాఖలు వారి అభివృద్ధిని తెలిపే విధంగా శకటాలను ప్రదర్శించారు. అంతేకాక పాఠశాల విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు.

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ మైదానంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**జిల్లా పోలీస్ కార్యాలయంలో...**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయం లో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో యస్బి డిఎస్పి రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, డిసియర్బి డీఎస్పీ సైదా, డిటీసీ డీఎస్పీ విఠల్ రెడ్డి,ఏఓ శ్రీనివాస్, సిఐలు రాఘవరావు, రాజశేఖర్ రెడ్డి, శివ శంకర్, శ్రీను నాయక్, మహాలక్ష్మయ్య, ఆర్ఐలు సంతోష్, శ్రీనివాస్, సూరప్పా నాయుడు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సోమయ్య, ఐటీ, డిసి ఆర్బి, ఎస్బి, విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో...**

నల్గొండ పట్టణంలోని మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి, కాంగ్రెస్ నాయకులు జూలకంటి శ్రీనివాస్, మందడి శ్రీనివాస్ రెడ్డి, కత్తుల కోటి, దుబ్బ అశోక్ సుందర్, ఇంతియాజ్, జూలకంటి సైదిరెడ్డి, శౌరయ్య, గాలి నాగరాజు, పిల్లి రమేష్ యాదవ్, మామిడి కార్తీక్, చింతపల్లి గోపాల్, పెరిక హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



**జిల్లా వ్యాప్తంగా ఘనంగా వేడుకలు..**

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేట్ సంస్థలు, వివిధ పార్టీల కార్యాలయాలలో గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించి, మహనీయులకు నివాళులర్పించారు.

# సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగుతాయి





(మొదటి పేజీ తరువాయి...)

అలాగే రైతు భరోసా కింద 652 మంది రైతులకు లబ్దిని చేకూర్చే పత్రాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నోడల్ అధికారి అనితా రామచంద్రన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవం రోజున ఆదివారం అత్యంత అట్టహాసంగా పై నాలుగు పథకాలను అన్ని జిల్లాలలో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ పథకాల కింద లబ్ధి రాని వారు బాధపడాల్సిన అవసరం లేదని, ఈ అన్ని పథకాలు నిరంతరం కొనసాగుతాయని, వీటికి ఎలాంటి ఆఖరి తేదీ అన్నది లేదని తెలిపారు. గుండ్లపల్లి గ్రామంలో ఇండ్లు మంజూరు చేసిన 115 మంది లబ్దిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలని, 6 నెలల్లో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి గృహప్రవేశాలకు వస్తామని అన్నారు.అలాగే నిరుపేదలు, కార్డు లేనివారికి 90 మందికి గుండ్లపల్లిలో రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని, వారందరికీ ప్రతినెల ప్రభుత్వం రేషన్ అందిస్తుందని తెలిపారు. 2023– 24 సంవత్సరంలో ఉపాధి హామీ జాబు కార్డు కలిగి ఉండి నెలకు కనీసం 20 రోజులు పని చేసిన 12 మందికి గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఒక్కో విడత 6000 చొప్పున 12 వేల రూపాయలను వ్యవసాయ కూలీలకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతున్నదని ఆమె వెల్లడించారు. రైతు భరోసా లో భాగంగా 652 మంది రైతులకు సంవత్సరానికి 12000 చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, నేటి నుండే వారి వారి అకౌంట్లో డబ్బులు జమవుతాయని, ఈ మొత్తం తో రైతులు వారి వ్యవసాయ కార్యక్రమాలకు వినియోగించుకోవచ్చని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలను గుండ్లపల్లి లో పండగ వాతావరణం లో నిర్వహించిన ఈ కార్యక్రమాలను ప్రారంభానికి రావడం సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ పేదల కళ్ళల్లో ఆనందం కలిగినప్పుడే పండగని అన్నారు. ఇలాంటి పండుగ వాతావరణం గణతంత్ర దినోత్సవం రోజు రాష్ట్రవ్యాప్తంగా కలిగిందని, రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కింద నిరుపేదలకు లబ్ధి కలిగించడం సంతోషమని తెలిపారు. గుండ్లపల్లి గ్రామంలో అత్యంత నిరుపేదలు, వెనుకబడిన వారు ఉన్నందున ఈ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని, ఇందులో భాగంగా 115 మందికి ఇండ్లు, 90 మందికి రేషన్ కార్డులు, 652 మందికి రైతు భరోసా, 12 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద మంజూరి పత్రాలు ఇవ్వడం జరిగిందని ఆమె వెల్లడించారు. ఇవి నిరంతర ప్రక్రియ అని, కొనసాగుతాయని, రానివారు ఎవరు కంగారు పడాల్సిన అవసరం లేదని తెలిపారు. అన్ని పథకాలు ఎలాంటి వ్యత్యాసం లేకుండా, పక్షపాతం లేకుండా స్యాచురేషన్ పద్ధతిలో అందిస్తున్నామని తెలిపారు. ఇంటి స్థలం ఉన్న వారికి మొదటి విడుతన ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, అనంతరం తక్కిన వారికి కూడా మంజూరు చేస్తామని ఆమె వెల్లడించారు.అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కోసిగి మండలం చంద్రవంచ లో ప్రారంభించిన నాలుగు పథకాల ప్రారంభ కార్యక్రమాలను ఆన్లైన్ ద్వారా ప్రజలు తిలకించారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి డిఆర్డిఏ శేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్, జిల్లా అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# పురపాలికల పగ్గాలు ప్రత్యేకాధికారులకే

(మొదటి పేజీ తరువాయి...)

జరిగిన తర్వాతే మున్సిపాలిటీలకు నిర్వహిస్తారు. దీనికి కనీసం ఆరు నెలల సమయం పట్టే అవకాశముండటంతో అప్పటి వరకు పురల్లో ప్రత్యేకాధి కారులపాలన తప్పనిసరి కానుంది. రాష్ట్రంలో 2019 జులై 2న పురపాలిక పాలకవర్గాల పదవీ కాలం ముగిసినా.. అప్పటి ప్రభుత్వం కొత్త మున్సిపల్ చట్టం తీసుకురావడం, ఓటర్ల గణన, వార్డుల విభజన, రిజర్వేషన్ల అమలు ప్రక్రియ పూర్తి చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించింది. అప్పుడు కూడా ప్రత్యేకాధికారులను నియమించి ఆరు నెలల పాటు పాలన కొనసాగించింది.

**అయిదేళ్ల పాలన ఇలా..**

నల్గొండ జిల్లాలోని మున్సిపాలిటీల్లో మెజార్టీ స్థానాలు భారాస కైవసం చేసుకున్నప్పటికీ ఆ తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని చోట్ల అవిశ్వాసాలను పెట్టి చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంది. ఈ అయిదేళ్ల పాలనలో చెప్పుకోదగ్గ ప్రగతి జరగలేదు. 2020లో కరోనా కారణంగా ఏడాదిన్నర కాలంలో అభివృద్ధి నిలిచిపోయింది. అనంతరం పురపాలికల్లో సమీకృత భవనాలు, డంపింగ్ యార్డులు, మురికికాలువలు, సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినా పూర్తిస్థాయిలో స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నిధులు రాకపోవడంతో అసంపూర్తిగానే మిగిలిపోయాయి. పట్టణ ప్రగతి కింద ప్రతినెల నిధులు రావడంతో త్వరితగతిన బిల్లులు విడుదలవుతాయని భావించి కౌన్సిలర్లు గుత్తేదారులుగా అవతారమెత్తి పనులు చేశారు. మరికొందరు బినామీలతో, పుర చైర్మన్లు కూడా బినామీల పేరిట పనులు చేశారు. 2024 డిసెంబరులో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా.. పట్టణ ప్రగతి నిధులు జాడ లేదు. ఏడాది నుంచి పనులు ఎక్కడిక్కడే నిలిచిపో యాయి. విలీన గ్రామాలు ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదు. ఫలితంగా బిల్లుల చెల్లింపులు నిలిచిపోయి పనులు దక్కించుకున్న గుత్తే దారులు చేతులెత్తేశారు. టెండర్లు పిలిచినా ముందుకు రావడం లేదు. ప్రజాప్రతినిధులు బిల్లుల కోసం అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో అయోమయంలో పడ్డారు.

**అదరపు కలెక్టర్ బాధ్యతలు..**

నల్లగొండ జిల్లాలో 8 పురపాలికలు ఉండగా నకిరేకల్ మినహాయించి 7 పురపాలికలకు ప్రత్యేక అధికారిగా అదనపు కలెక్టర్ ను నియమిస్తూ ఆ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా నకరేకల్ పురపాలిక పాలకవర్గం పదవి కాలానికి ఇంకా ఏడాదిన్నరకు పైగా గడువు ఉంది.

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అర్హులకు మొండిచేయి

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం వీరికి అప్పగించింది. ప్రభుత్వ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరించాల్సిన పంచాయతీ కార్యదర్శులు అడ్డగోలుగా వ్యవహరించి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే ప్రయత్నం చేశారు. గత ప్రభుత్వంలో ఇష్టానురీతిన వ్యవహరించిన తీరుని మరోసారి బయట పెట్టుకున్నారు.



**ఇదిగో ఉదాహరణ...**

నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం ఎర్రగడ్డలగూడెం గ్రామంలో జరిగిన సంఘటనే దీనికి ఒక ఉదాహరణ. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అర్హులైన వారిని కాదని.. పంచాయతీ కార్యదర్శి తనకు నచ్చిన పక్క ఇళ్ళు ఉన్న అనర్హులను జాబితాలో చేర్చారు. ఈ మధ్యనే పక్కా ఇండ్లు నిర్మించుకొన్న వారిని ఈ జాబితాలో అద్దె ఇంట్లో నివసిస్తున్నట్టు, స్లాబ్ ఇల్లు ఉన్న వారిని తడకలతో నిర్మించిన ఇల్లుగా పేర్కొనడం గమనార్హం..సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకున్న వారిని ఇల్లు, సొంత స్థలం లేనట్టుగా జాబితాలో పేర్కొన్నారు. పేదవారిని పక్కన పెట్టి అనర్హులను లబ్ధిదారులుగా జాబితాలో చేర్చారు. కానీ ఇల్లు లేని పేదవారు దరఖాస్తు చేసుకుంటే వీరిని అనర్హులుగా ప్రకటించారు.లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలకు పాల్పడిన సదరు కార్యదర్శి వారి ద్వారా ఏమైనా ప్రయోజనం పొందారేమో అని గ్రామ సభలో పాల్గొన్న ప్రజలు అనుమానం వ్యక్తం చేశారు.

**సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదు...**

ఇదే విషయం గూర్చి మాకు పక్కా ఇల్లు లేదు, మాకు ఎందుకు ఇల్లు మంజూరు చేయలేదు? అని సెక్రటరీని గ్రామంలోని పేద దళితులు ప్రశ్నించగా.. మీకు ఇండ్లు ఎందుకు మంజూరు కాలేదో జిల్లా పీడీ దగ్గరికి వెళ్లి అడగండి. ఆయనకు చెప్పుకోండి! నేను మీకు సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదు. అని ఎర్రగడ్డలగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడని బాధితులు వాపోయారు. ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించాలనే లక్ష్యంతో గ్రామసభలు నిర్వహిస్తూ లబ్ధిదారులను ఎంపిక చేస్తుంటే... ఇలాంటి కొందరు అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి పేదవారికి తీరని అన్యాయం చేస్తున్నారని పేద ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పక్కనే ఉన్న పజ్జూరు గ్రామంలో కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో వ్యవసాయ కూలీలకు బదులుగా భూమి ఉన్న రైతులను పథకంలో అర్హులుగా చేర్చి అధికారులు తమకు అన్యాయం చేశారని పేద కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు.

**అధికారుల అండతోనే**

**రాద్ధాంతం...**

అసలు విషయాన్నీ పరిశీలిస్తే ఇలాంటి అధికారుల అండతోనే ప్రతిపక్షాలు గ్రామసభల్లో రాద్ధాంతం సృష్టించాయని సర్వత్ర చర్చ నడుస్తోంది... ప్రభుత్వం మారినా కూడా గత ప్రభుత్వంలో పని చేసిన అధికారులు బుద్ధి మాత్రం మారడం లేదు. గతంలో ప్రభుత్వంలోని రాజకీయ నాయకుల అండదండలతో అడ్డగోలు అక్రమాలకు పాల్పడి, తమకు నచ్చిన విధంగా వ్యవహరించిన అధికారులు ఇంకా వారి కనుసనల్లోనే వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. మరీ ముఖ్యంగా కొంతమంది గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ వ్యతిరేక గ్రూపుగా ఏర్పడి సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, గ్రామాలలోని నాయకత్వాన్ని బదనాం చేయాలని కుట్రలు పన్నినట్లు ఈ సంఘటనలు అనుమానాలకు తావిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటి అధికారుల ఆగడాలను అరికట్టి పేద ప్రజలకు న్యాయం చేయాలని, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపికలో పక్షపాత ధోరణితో వ్యవహరించే పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## రేపరెపలాడిన మువ్వన్నెల జెండా...

### ఘనంగా 76వ, గణతంత్ర దినోత్సవం



*మోతె జనవరి 26 ( ప్రజాజ్యోతి ):*

ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, మండల పరిధిలోని పలు పాఠశాలలో, పార్టీ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలలో జాతీయ జెండాను ఎగరవేశారు. .స్థానిక పోలీసు స్టేషన్లో మోతె ఎస్సై యాదవేందర్ రెడ్డి,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంఘమిత్ర,మండల పరిషత్ లో ఎంపిడిఓ ఆంజనేయులు, లు జెండాను ఎగురవేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు సామ వెంకటరెడ్డి, బొడ్డు సాలయ్య, మొక్క వీరారెడ్డి, రాపర్తి కాటంరాజు, బొడ్డు ఎల్లయ్య తదితరులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ రిపోర్టర్ అవార్డు అందుకున్న కొండ సైదులు గౌడ్



*గరిడేపల్లి, జనవరి 26 (ప్రజాజ్యోతి):*

ఉత్తమ రిపోర్టర్ అవార్డును గరిడేపల్లి మనం న్యూస్ రిపోర్టర్ కొండ సైదులు గౌడ్ అందుకున్నరు.మనం న్యూస్ కార్యాలయంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా రిపోర్టర్ల సమావేశం నల్లగొండ జిల్లా స్టాపర్ ఎండి సయ్యద్,సూ ర్యాపేట జిల్లా స్టాపర్ బుక్క రాంబాబు ఆధ్వర్యంలో బెస్ట్ రిపోర్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్తలు, యాడ్స్ సేకరించడంలోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన గరిడేపల్లి మండలం జర్నలిస్ట్ కొండ సైదులు గౌడ్ స్టేట్ బ్యూరో శ్రీనివాసులు చేతుల మీదుగా బహుమతిని అందుకున్నారు.ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ జిల్లా స్టాపర్ బుక్క రాంబాబు నేతృత్వంలో ఈ అవార్డు అందుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు.నా ప్రతిభను గుర్తించి ఈ అవార్డు నాకు అందించిన మనం పత్రిక యాజమాన్యానికి,స్టేట్ బ్యూరో శ్రీనివాసులు,ఉమ్మడి నల్లగొండ సూర్యాపేట జిల్లా స్టాపర్లు ఎండి సయ్యద్, బుక్కరాంబాబు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నల్లగొండ ప్రెస్ క్లబ్ లో ఘనంగా గణతంత్ర వేడుకలు

### జర్నలిస్టులకు తేనిటి విందు

### క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు

### త్వరలోనే మంత్రి చేతుల మీదుగా బహుమతులు

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

నల్లగొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో భారత గణతంత్ర దినోత్సవ వేడు కలను ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రెస్ క్లబ్ భవనంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పులిమామిడి మహేం దర్ రెడ్డి ఆవిష్కరించారు. జాతీయ గీతాలాపన అనంతరం జర్నలిస్టులందరికీ నల్లగొండ ప్రెస్ క్లబ్ తరపున కార్యదర్శి గాదె రమేష్, కోశాధికారి దండంపల్లి రవికుమార్ లతో కలిసి గణతం త్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులందరూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తదనంతరం కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టు మిత్రులకు మిఠాయిలు పంపిణీ చేసి అల్పాహార, తేనిటి విందు కూడా ఏర్పాటు జరిగింది. ఈ సందర్భంగా



ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ గణతంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులకు రెండు రో జులపాటు నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు అదే విధంగా రన్న రప్ లకు బహుమతుల ప్రధానం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చే తుల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని త్వరలో తలపెడుతామని వెల్లడించారు. అదే విధంగా నల్లగొండ ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ఐకాన్ ఆసుపత్రి సౌజన్యంతో సిద్ధం చేసి ఒకే వేదికపై క్రీడా బహుమతులు, హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని అట్ట హాసంగా చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్ర




మంలో ప్రెస్ క్లబ్ సలహాదారు గుండగోని జయ శంకర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరెడ్డి, సల్వాది జానయ్య, ఎన్నమల్ల రమేష్ బాబు, షరీఫ్, జానీ బాయ్, వెంకట మధు, నరేందర్, కత్తుల హరి,సివిఆర్ మధు, కత్తుల యాదగిరి, పెద్దగోని మధు, గిరి, చంద్రశేఖర్, సందీప్, వాడపల్లి మధు, సతీష్, యాదగిరి జనార్ధన్, సాయి, ముచ్చర్ల విజయ్, ముచ్చర్ల శ్రీనివాస్, దినేష్ ఆసిఫ్, స్వామి, రాజు, ఏం. సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న కెవికె శాస్త్రవేత్తలు




**గరిడేపల్లి, జనవరి 26 (ప్రజాజ్యోతి):**

కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం కెవికె శాస్త్రవేత్తలు అందుకున్నరు. 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో కలెక్టర్ శ్రీ తేజాస్ నందలాల్ పవార్ కేవీకే సస్య రక్షణ శాస్త్రవేత్త డి.ఆదర్శ్ మరియు పట్టు విభాగ శాస్త్రవేత్త టి.మాధురి లకు ప్రశంసా పత్రంను అందుకున్నట్లు తెలియజేశారు కేవీకే ఆఫీస్ సిబ్బంది కృషి, సహాయ సహకారాలు అందించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ ప్రశంసా పత్రం అందుకోవడంతో బాధ్యత ఇంకా పెరిగిందని ఇంకా ఎక్కువ మొత్తంలో విస్తరణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

## పోస్టర్ ఆవిష్కరించిన బిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కర్ల ప్రేమానంద్



**కోదాడ టౌన్, జనవరి 26 ( ప్రజా జ్యోతి ):**

బహుజన విద్యార్థి యాత్ర లో భాగంగా స్థానిక కోదాడ పట్టణంలో ఉన్న బీసీ వసతి గృహం నందు, బి ఎస్ ఎఫ్ ఐరాష్ట్ర కార్యదర్శి కర్ల. ప్రేమానంద్ ఆధ్వర్యం లో పోస్టర్ ఆవిష్కరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి కర్ల ప్రేమానంద్ పాల్గొని, మాట్లాడుతూ... ఆర్ టి ఈ 2009 ఏ సిటీ ప్రకారం 25%సీట్లు అన్ని ప్రైవేటు కార్పొరేట్ పాఠశాల లో పక్కగా అమలు చెయ్యాలని అలాగే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్సిమెంట్ ,స్కాలర్షిప్ లు వెంటనే విడుదల చెయ్యాలనీ డిమాండ్ చేశారు. తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు విద్య శాఖ కు 15% ఇస్తాం అని చెప్పి, ఇప్పుడు కేవలం 7.3% ఇవ్వడం వలన విద్యా రంగంలో ఉన్న 25 లక్షల నిరుపేద విద్యార్థుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారాయని ఈ విషయం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి స్పష్టంగా కనబడుతుందని కర్ల ప్రేమానంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో.. చిరుకుట్ల. కార్తీక్, నల్లఅఖిల్, మహేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రామన్న పేట జనవరి 26 ప్రజా జ్యోతి.**

స్థానిక రామన్నపేట గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో 76వ గణతంత్ర దినోత్సవ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆచార్య రాహత్ ఖానం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. తదనంతరం మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకొని, గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను తెలుసుకొని లింగ ప్రాంత మత భాష భేదం లేకుండా దేశ ఉన్నతి కోసం పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్ సి సి విద్యార్థులు కవాతు నిర్వహించి జాతీయ జెండాకు వందన సమర్పణ చేశారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ రావు సమన్వయ పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి వెంకటేశ్వ రావు అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జె చిన్నబాబు, అధ్యాపకులు డాక్టర్ కృష్ణ కౌండిన్య, డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, డాక్టర్ జి సునీత డాక్టర్ రత్న మంజుల, డాక్టర్ రాచమల్ల శ్రీనివాస్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్. తిరుపతమ్మ సుధీర్.



**నడిగూడెం ,జనవరి 26, ప్రజా జ్యోతి:**

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని,ప్రజల సంక్షేమ పథకాలపై ఎలాంటి అపోహలు పెట్టుకోవదని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు.జనవరి 26 న సంక్షేమ పథకాలు అమలకై పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన మండలంలోని కాగితా రామచంద్రపురం గ్రామంలో ఆదివారం జరిగిన సంక్షేమ పథకాల ప్రారంభ కార్యక్రమ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ తెలిపారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి, డీఎఫ్ఓ సతీష్ కుమార్ తో కలసి అర్హులకు మంజూరు అయిన సంక్షేమ పథకాల పత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహసిల్దార్ రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్,ఎంపీఓ విజయలక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్ గోసుల రాజేష్, మాజీ జెడ్పిటిసి బాణాల కవిత నాగరాజ్ , మాజీ వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ముదిరెడ్డి నలిని వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,దేవబత్తిని రమేష్ ప్రసాద్ మొక్క బిక్షపతి, చంద్రశేఖర్ రెడ్డి, శెట్టి సతీష్, వల్లపురెడ్డి సురేందర్ రెడ్డి,పాలడుగు ప్రసాద్, రామిని విజయవర్ధన్ రెడ్డి,నాగిరెడ్డి లింగారెడ్డి, బంధారపు మల్లికార్జున్, గుర్రం నీలీమాగాంధీ, గడ్డం మల్లేష్ యాదవ్,గుజ్జ ఆంజి, పల్లా వెంకటరెడ్డి,పాతకోట్ల నాగేశ్వరరావు, ప్రభుత్వ అధికారులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యడవల్లి రంగశాయిరెడ్డికి నివాళులు



**నిడమనూరు,జనవరి 26(ప్రజాజ్యోతి)**

ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు యడవల్లి రంగశాయి రెడ్డి చిత్రపటం వద్ద సైబరాబాద్ సైబర్ క్రైమ్ బ్రాంచ్ డిఎస్పీ నూకల వేణు గోపాల్ రెడ్డి,నల్లగొండ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,మేరెడ్డి వెంకట్ రాహుల్ ,ఆదివారం నివాళి అర్పించారు.యడవల్లి రంగశాయి రెడ్డి అనారోగ్యంతో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. ఐదొవ రోజు ఆదివారం నాయకులు తమ్మడంలో ఆయన చిత్రపటం వద్ద పూలువేసి నివాళ్లు అర్పించారు. రంగశాయి రెడ్డి ఏకైక కుమారుడు వల్లభ రెడ్డిని, వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. నివాళి అర్పించిన వారిలో నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యనారాయణ,హలియ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, యడవల్లి నరేంద్ ర్ రెడ్డి, కొండా శ్రీనివాస్ రెడ్డి,ముంగిశివమారయ్య, నర్సింగ్ విజయ్ ,యడవల్లి విక్రం రెడ్డి, పసుపులేటి సైదయ్య,అంకతి కృష్ణయ్య, సత్యనారాయణ,మేరెడ్డి వివేక్, పోలే రవి, మోసాల శ్రీనివాస్, ఇషక్, లాజర్,తదితరులు, పాల్గోన్నారు.

## ప్రజా పాలన సంక్షేమ పథకాల పంపిణి

### పైలెట్ ప్రాజెక్ట్ గ్రామం మానాయకుంట



**అడ్డగూడూర్ జనవరి 26(ప్రజా జ్యోతి)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా ప్రవేశం పెట్టిన ఆర్ గ్యారంటీలలో 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా నాలుగు నూతన పథకాలు ప్రవేశపెట్టారు. అందులో రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు అందరికీ రేషన్ కార్డులు సంక్షేమ పథకాలు అడ్డగూడూరు మండలం మానాయికుంట గ్రామం పైలెట్ ప్రాజెక్టు గ్రామంగా ఎంపిక కావడం జరిగింది. సంక్షేమ పథకాలకు ఎంపికైన అర్హులైన ప్రజలకు ప్రోసిడింగ్ పత్రాలను మండల ఎమ్మార్వో శేషగిరిరావు మండల స్పెషల్ అధికారి కృష్ణ చేతులమీదుగా అందించడం జరిగింది. రైతు భరోసా కు 484 మంది, ఇందిరమ్మ ఇళ్లకు 83 మంది, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు 16 మంది, రేషన్ కార్డులకు 102 మంది, ఎంపికైనట్లుగా ప్రకటించడం జరిగింది. ఇట్టి పథకాలకు అర్హులైన ఎంపికైన ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి కృష్ణ ఎంపీడీవో శంకరయ్య ఎంపీ ఓ ప్రేమలత డిప్యూటీ ఎమ్మార్వో సత్యనారాయణ పంచాయతీ సెక్రటరీలు గ్రామ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలి.

### ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్ శిరీష.



**రామన్న పేట జనవరి 26 ప్రజా జ్యోతి.**

ప్రిన్సిపల్ జూనియర్స్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి ముందుగా పోలీసు గౌరవ వందనం స్వీకరించి న అనంతరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ శిరీష జాతీయ జెండా ను ఆవిష్కరించిన అనంతరం జరిగిన సభలో ఎస్ శిరీష మాట్లాడుతూ రాజ్యాంగం ప్రజలకుఇచ్చిన గొప్ప వరమని అందరూ రాజ్యాంగాన్ని ఆదేశిక సూత్రాలను గౌరవించి అమలు చేయాలని అన్నారు. అమరవీరులు సాధించి పెట్టిన స్వాతంత్రం, గణతంత్ర దినోత్సవాన్ని ఉపయోగించుకొని భావితరాలకు ఉపయోగపడే విధంగా మేసులుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి మజీద్, కెమె రామదాసు, సీనియర్ న్యాయవాదులు కంపాటి యాదగిరి, పి శోభన్ బాబు, జింకల ప్రభాకర్, ఉయ్యాల హనుమంతు గౌడ్, గాలి లింగయ్య, సత్తయ్య, మామిడి వెంకట్ రెడ్డి, శ్రవణ్ కుమార్, బాసరాజు అశోక్, మొగులయ్య, పాల్వంచ జగతయ్య, బర్ల డేవిడ్, వై శ్రీశైలం,యాదాసు యాదయ్య, బాలరాజు దినేష్, సాయి, అజీజ్ సూపరిండెంట్లు బాలగోని శివరాజు ,మధులిక, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నడిగూడెం, జనవరి 26, ప్రజా జ్యోతి:**

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నడిగూడెం మండల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు అధికారులు తమ తమ కార్యాలయాల ముందు జాతీయ జెండాను ఎగరవేశారు.ఇంచార్జ్ తాహశీల్దార్ రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, ఎస్సై జి.అజయ్ కుమార్, ఏవో దేవప్రసాద్, ఏపీఓ శ్రీనివాసరావు, ఏపీఎం రామలక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్ లు కొల్లు రామారావు, గోసుల రాజేష్, బుర్ర వెంకటేశ్వర్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయ నాయక్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ వాణి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి, కస్తూరిబా గాంధీ ప్రిన్సిపాల్ వెంకటరమణ,డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ అఖిల, ఏఈ సైదయ్య, బోళ్ల నర్సిరెడ్డి,దొంత గాని శ్రీనివాస్, భువనగిరి ఉపేందర్, బండారు వీరబాబు, మహమ్మద్ అఫ్జల్, వల్లెపు శ్రీనివాస్, ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు తమ తమ కార్యాలయాల యందు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దున్న శ్రీనివాస్, నాయకులు చల్లంచర్ల సత్యనారాయణ, కాసాని ఎంకన్న, గుండు శ్రీనివాస్, కోరట్ల శ్రీనివాస్, గడ్డం మల్లేష్ యాదవ్, పల్లపు శ్రీనివాస్, పసుపులేటి మల్లికార్జున్, జలీల్ అహ్మద్, గుండు లింగరాజ్, దున్న లింగయ్య,పాతకోట్ల రాము, గుండు మహేందర్, శ్రీరాముల శ్రీనివాస్ పల్లపు నాగేశ్వరరావు, బూరుగడ్డ థామస్, దేవరగుల వీరన్న, సీతయ్య, బొల్లం శీను, అనంతుల మహేష్, తంగేళ్ల లింగయ్య, దున్న ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు...

# విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

★ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు

★ సర్కారు బడులను కాపాడుకుందాం

విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేసిన డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు



*తుంగతుర్తి, జనవరి 26, (ప్రజా జ్యోతి );*

కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి, డిసిఎంఎస్ డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు పేర్కొన్నారు.ఆదివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువు కోవడం తక్కువగా భావించే పద్ధతి పోవాలని, ప్రభుత్వ పాఠశాల పిల్లలు ప్రతిభ గల పిడుగులున్నారన్నారు. ప్రభుత్వ విద్య పటిష్టతే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.సమస్యలుంటే పోరాడి సాధించుకోవాలని, టీచర్లు సైతం నిత్య విద్యార్థుల వలె అధ్యయనం చేసి టీచర్లు వృత్తి ధర్మాన్ని పాటిస్తున్నారన్నారు. నేనూ ప్రభుత్వ బడిలోనే చదువుకున్నానని, నన్ను చూసి మా టీచర్లు సంతోష పడతారన్నారు. విద్యార్థి ఎదుగుదల టీచర్లకే సాధ్యమని స్పష్టం చేశారు.డ్రగ్స్ కు విద్యార్థులు దూరంగా ఉండాలని, రిచ్ కల్చర్ పేరుతో తప్పుడు మార్గాలు పట్టొద్దని, సమాజం కోసం పరితపించే గుణాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. తల్లిదండ్రుల నమ్మకం నిలబెట్టుకునేలాగా విద్యార్థులు కష్టపడాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల చేసిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకర్షించాయి. అనంతరం వివిధ క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు ఓరుగంటి సత్యనారాయణ జ్ఞాపకార్థం ఆయన కుమారులు సుభాష్ శ్రీనివాస్, బహుమతులు అందజేయగా, గుడిపాటి ఫకీర్ జ్ఞాపకార్థం సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు,రేగటి భాస్కర్ సహకారంతో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ వేడుకల్లో ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు కొండగడుపుల యాకయ్య, గుజ్జ భాస్కర్, సహదేవ్, రవికుమార్, రాజు, రాజన్న, శ్రీనివాస్, నవీన్ ప్రసాద్, మధుకర్,కృష్ణవేణి, ఉమారాణి, లావణ్య, సునీత, సిఆర్పి సరిత, మల్లయ్య,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పెద్దపీట వేస్తున్న ప్రజాప్రభుత్వం

★ తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి

★ గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గిరిధర్ రెడ్డి



*తుంగతుర్తి, జనవరి 26, (ప్రజా జ్యోతి );*

ప్రజా ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. ఆదివారం 76 వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని తుంగతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జాతీయ జెండాను మార్కెట్ కమిటీ డైరెక్టర్లతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు.గత ప్రభుత్వం చేయని రుణమాఫీని సీఎం రేవంత్ రెడ్డి తన భుజాలపై వేసుకుని ఏక కాలంలో రూ.21వేల కోట్లు మాఫీ చేశారని తెలిపారు. రైతులు పండించిన సన్న ధాన్యానికి రూ.1100 కోట్ల బోనస్ అందచేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఎన్ని కష్టాలను ఎదుర్కొంటున్నప్పటికి రైతులను, నేతన్నలను మరవవద్దని సీఎం పేర్కొన్నట్లు తెలిపారు. అధికారం కోల్పోయిన బీఆర్ ఎస్ నాయకులు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డుపడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేయడంతో పాటు రూ.2 లక్షల రుణమాఫీ చేశామన్నారు. గత ప్రభుత్వంలో రుణమాఫీ చేస్తే వడ్డీ కిందికే పోయేదన్నారు. ప్రతిష్టాత్మకంగా గ్రామ సభలు నిర్వహించి అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,జిల్లా మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ సహకారంతో డైరెక్టర్ల అందరితో కలిసి అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్నతో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మువ్వన్నెలు మురువంగా..!

★ మండల వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



*తుంగతుర్తి, జనవరి 26,(ప్రజా జ్యోతి );*

76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం వాడవాడల ఘనంగా నిర్వహించారు. తుంగతుర్తి మండల కేంద్రంతో పాటు గ్రామ గ్రామాన జాతీయ పతాకాలను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ గొప్పతనాన్ని ఆ స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు తెలియజెప్పాల్సిన ఆవశ్యకతను వక్తలు వివరించారు. ముందుగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తుంగతుర్తి తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో దాయనంద్, తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు కార్యాలయంలో ఇన్చార్జి జడ్జి రజిత గోపు,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శేషు కుమార్, పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, రైతు సేవ సహకార సొసైటీ కార్యాలయంలో సింగిల్విండో చైర్మన్ గుడిపాటి సైదులు,వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ బాలకృష్ణ,పంచాయతీరాజ్ డిఇ లింగయ్య నాయక్, మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం రాంబాబు, ఉపాధి హామీ కార్యాలయంలో ఏపీవో కృష్ణ, ఎంఈఓ బోయిన్ లింగయ్య, ఏరియా దావఖానలో డాక్టర్ నిర్మల్ కుమార్,పశు వైద్యశాలలో రవి ప్రసాద్, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ సురేందర్, ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ రజిత, సిడిపిఓ కార్యాలయంలో సిడిపిఓ శ్రీజ, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా వివిధ రాజకీయ మండల పార్టీ కార్యాలయంలో ఆయా పార్టీల మండల అధ్యక్షులు, యువజన సంఘాల అధ్యక్షులు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

# కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న ఆరోగ్య మిత్ర

*గరిడేపల్లి,జనవరి 26(ప్రజా జ్యోతి ):*

గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం (ఆరోగ్యశ్రీ)ఆరోగ్య మిత్ర అందుకున్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు గ్రామానికి చెందిన అమ్మనబోయిన గురుప్రసాద్ యాదవ్ ఉత్తమ ఆరోగ్య మిత్ర అవార్డు అందుకున్నారు.గురు ప్రసాద్ 17 సంవత్సరాలుగా ఆరోగ్య మిత్ర కొనసాగుతూ కల్మల్ చెరువు ప్రాథమిక హాస్పిటల్ లో కొంత కాలం చేసి ప్రస్తుతం హుజూర్ నగర్ ప్రభుత్వ హాస్పిటల్ లో విధులు నిర్వర్తిస్తున్నారు.ఇన్ని సంవత్సరం నిరీక్షణకు ఈ ప్రశంసా పత్రం అందుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు. ఉత్తమ ఆరోగ్య మిత్ర రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





*చింతపల్లి జనవరి 26 (ప్రజాజ్యోతి )*

చింతపల్లి మండల వ్యాప్తంగా 76 వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పలు పాఠశాలల్లో స్వతంత్ర సమరయోధుల వేశాధారణ వేసి అలరించారు. వివిధ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీ కార్యాలయాలముందు జాతీయ జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డా:అంబేద్కర్ తో పాటు స్వతంత్ర సమరయోధుల చిత్రపటాలకి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో, రెవెన్యూ సిబ్బంది, పోలీసు అధికారులు, గ్రామాలల్లో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



*అడ్డగూడూర్ జనవరి 26 (ప్రజా జ్యోతి )*

అడ్డగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ను ఎగరవేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలెబోయిన లింగయ్య యాదవ్ అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు జనవరి 26, బాబా సాహెబ్ అంబెడ్కర్ రచన పుణ్యం, ప్రజాస్వామ్యం కి ఊపిరి రాజ్యాం గం అని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డీసీసీ కార్యదర్శి నిమ్మనగోటి జోజీ, పాశం సత్యనారాయణ,బాలెంల సైదులు, శ్రీనివాస్ రెడ్డి గోలి రాంరెడ్డి యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మేకల పవన్ మహిళా విభాగం నాయకులు గుత్త వినోద,దాసరి వీరలక్ష్మి,పసునూరి లక్ష్మి,బోల్ల బువమ్మ,మెతుకు ముత్తమ్మ,భాగ్య, సీనియర్ నాయకులు బాలెంల సురేష్,బాలెంల మల్లేష్,దప్పు వెంకన్న,మత్స్యగిరి,జనార్ధన్,నరేష్,మహేందర్,నరేందర్,జీవన్,మల్లేష్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*నాగారం జనవరి 26 ప్రజా జ్యోతి.*



నాగారం మండలం వర్ధమానుకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991– 92 సంవత్సరంలో పదవ తరగతి చదివిన తోటి స్నేహితులు ఎవరికీ ఆపద వచ్చిన సాధ్యమైనంతవరకు అందరూ సహకరించుకుంటూ వస్తున్న సందర్భంలో దాసరి రవి అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నందున విషయాన్ని గ్రహించి తోటి స్నేహితులు బృందం దర్శన వెంకన్న. అయినాల అశోక్ కుమార్ ,కొత్త సోమిరెడ్డి, పడాల వెంకన్న, మారపాక అంజయ్య మారపాక పిచ్చయ్య, బుర్ర ఎల్లయ్య గార్లు, స్పందించి సుమారు పదివేల రూపాయల విలువచేసే నిత్యవసర వస్తువులతో ఆదుకోవడం జరిగింది. ఇలా ఇబ్బందులో పలువురు గ్రామస్తులు అభినందించడం జరిగింది.

# పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం





**అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం.**

**కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి.**

*మునగాల జనవరి 26 (ప్రజా జ్యోతి ):–*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లులు, రేషన్ కార్డులు, రైతు భరోసా లాంటి పథకాలను ప్రవేశపెట్టి ఆదివారం రోజు కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు. మునగాల మండలంలోని తాడువాయి గ్రామాన్ని ఎంచుకొని గ్రామంలోని ఆత్మీయ భరోసా క్రింద 109 మందిని, ఇందిరమ్మ ఇల్లులు 121 మందికి, రేషన్ కార్డులు 243 మందికి, రైతు భరోసా 1092 మందికి లబ్ధి పొందుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల పక్షాన నిలబడే పార్టీ అని, ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంచుకొని పైలెట్ ప్రాజెక్టుగా ఈ నాలుగు సంక్షేమ పథకాలు అందించామని, గ్రామానికి త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని ఎవరికైనా ఈ పథకాలు లబ్ధి చేకూర పోతే ప్రజా పాలన ద్వారా మరి ఒకసారి దరఖాస్తు చేసుకోవాలని ఆమె ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో మండల స్పెషల్ ఆఫీసర్ శిరీష, నియోజకవర్గ వ్యవసాయ అధికారి యాదయ్య,మండల రెవెన్యూ అధికారి వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయ, ఏపీవో శిరీష, ఎంపీ ఓ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల జయపాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, కొలిశెట్టి బుచ్చి పాపయ్య, నరేందర్ రెడ్డి, అధికార ప్రతినిధి వేణపెల్లి వీరబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జానకి రెడ్డి, కాసర్ల బోస్, సోము పొంగు గోపి, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, బసవయ్య, ఇతర గ్రామ నాయకులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## హాలియా మున్సిపల్ అధికారులకు ఉత్తమ ప్రశంసాపత్రాలు



*హాలియా,జనవరి26(ప్రజా జ్యోతి ) :*

హాలియా మున్సిపల్ కార్యాలయంలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా విధి నిర్వహణలో ప్రతిభను కనబరిచినందుకు పలు శాఖల అధికారులకు నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రశంసా పత్రాలను అందజేశారు.ప్రశంస పత్రాలు అందుకున్న వారిలో ఆర్ ఐ మహమ్మద్ ఉమర్,కంప్యూటర్ ఆపరేటర్ అంకిపల్లి సువర్ణ రాజు, వర్క్ ఇన్స్పెక్టర్ కంచనపల్లి సతీష్, బిల్ కలెక్టర్ జటావత్ ఈశ్వరి భాయ్ లు ప్రశంసా పత్రాలు అందుకున్నారు.ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలు అందుకున్న మున్సిపల్ సిబ్బంది ని పలువురు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా 76వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు



*రామన్న పేట,జనవరి26 (ప్రజా జ్యోతి )*

రామన్నపేట మండలంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలో పలు చోట్ల ఘనంగా జెండా ఆవిష్కరణ చేసారు. పలు ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు జెండా ఎగరవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీఓ భూక్య యాకూబ్ నాయక్, ఎమ్మార్వో కార్యాలయంలో తహసీల్దార్ లాల్ బహదూర్, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ పి మల్లయ్య, కార్యాలయంలో కార్యదర్శులు, ప్రభుత్వ దవాఖాన ,పశువులదవఖాన , విద్యుత్ కార్యాలయంలో, అగ్రికల్చర్ ఆఫీస్ లో పాఠశాలలో పలు పార్టీల భవనాల ముందు పెద్ద ఎత్తున జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఎంపీటీసీ లు ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా రేపరెపలాడిన మువ్వన్నెల జెండా...!

**ఘనంగా 76వ, గణతంత్ర దినోత్సవం**



*మునగాల,జనవరి 26, ( ప్రజాజ్యోతి ):*

మిర్యాలగూడ డివిజన్ లో 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలలో జాతీయ జెండాను ఎగరవేశారు. .స్థానిక పోలీసు స్టేషన్లో మునగాల ఎస్సై డి ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు, గ్రామపంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ ఆంజనేయులు, మండల పరిషత్ లో ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్, వ్యవసాయశాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి బుంగరాజు, వ్యవసాయ సహకార సంఘ సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ లు జెండాను ఎగురవేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, గ్రామ మాజీ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, సీనియర్ నాయకులు ఉప్పుల జానకి రెడ్డి, ఎలక నరేందర్ రెడ్డి,గంధం సైదులు, ఉప్పుల యుగంధర్ రెడ్డి, గండు అంజయ్య, శెట్టి గిరి, కొండా రామాంజి,మండవ శ్రీనివాస్(ఆర్.ఎం.పి), గుండు నాగేశ్వరరావు, మండల శ్రీనివాస్ (గాలి మిషన్), కాసర్ల శ్రీను, కాసర్ల వెంకట్, కుక్కడపు లక్ష్మయ్య, రాయల కృష్ణ,గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము వీధరావు,సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుం కృష్ణ, టిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగబాబు, ఇతర నాయకులు ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



*చౌటుప్పల్, జనవరి 26 ( ప్రజాజ్యోతి )*

దేవలమ్మ నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999- 2000 సంవత్సరం లో పదవ తరగతి చదివిన విద్యార్థులు 25 ఏళ్లు పూర్తి కావడంతో గురువులతో కలిసి సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఒకరిని ఒకరు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆనాటి గురువులను ఘనంగా సన్మానించారు.

## టెన్త్ క్లాస్ విద్యార్థులకు స్టడీ అవర్లో డ్రై ఫ్రూట్స్ కై ఆర్థిక చేయూత

**నాంపల్లి సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి**



*నాంపల్లి,జనవరి,26(ప్రజాజ్యోతి ):*

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభగంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాంపల్లి సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి హాజరై మాట్లాడారు. పాఠశాలలో విద్య నభ్యసిస్తున్న 10వ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్ సాయంకాల సమయంలో పిల్లలకు బ్రెయిన్ శార్పుగా ఉండాలంటే నిరుపేద పిల్లలు డ్రై ఫ్రూట్స్ తినాలనే, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని ఆలోచనతో గట్టుపల్లి నర్సిరెడ్డి వేదికపై తక్షణమే రూ. పది వేలు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. పదవ తరగతిలో ప్రతి విద్యార్థి అత్యున్నత మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఇంకెన్నో చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, మండల నాయకులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ లక్ష్మి భరత్



*మఠంపల్లి జనవరి 26 ప్రజా జ్యోతి*

మఠంపల్లి మండలం లాలితండా గ్రామంలో రమేష్ నాయక్ లక్ష్మి కుమార్తె తనుశ్రీ జన్మదిన వేడుకలు లాలి తండ గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లక్ష్మి భరత్ నాయక్ పాల్గొని వారి కుమార్తెను ఆశీర్వదించి భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని ఆ చిన్నారికి మంచి ఆయురారోగ్యాలను భగవంతుడు ప్రసాదించాలని ఆశీర్వదించారు.ఇట్టి కార్యక్రమంలో బాణోతు శ్రీను నాయక్,బాలు నాయక్,కమల్,శంకర్,బాబూ నాయక్,రాజేష్ నాయక్,శ్రీను నాయక్,ప్రసాద్ తదితరు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదల సొంత ఇండ్లు కల నెరవేరబోతోంది

### నిడమనూరు స్పెషల్ ఆఫీసర్ కృష్ణవేణి

*నిడమనూరు, జనవరి 26(ప్రజాజ్యోతి*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన నాలుగు పథకాలు అయినటువంటి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు జనవరి 26 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే కార్యక్రమంలో భాగంగా ఆదివారం నిడమనూరు మండలం తుమ్మడం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు అధికారులు ఎంపిక చేశారు. ఆదివారం తుమ్మడం గ్రామంలో ప్రజాపాలన – గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నిడమనూరు మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణవేణి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిడమానూరు మండలం తుమ్మడం అయినటువంటి గ్రామంలో 350 మంది సొంత ఇండ్లు లేని నిరుపేదలు ఉన్నారన్నారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో సంవత్సరానికి కొన్ని ఇండ్లు ఇచ్చినట్లయితే ఆదివారం ఈ బాధలు ఉండేవి కాదు. ఇదే 350 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు



చేయడానికి లబ్ధిదారులను అర్హులుగా గుర్తించారు .ఒక్కొక్కరికి ఐదు లక్షలు చొప్పున ఇళ్లు నిర్మాణం కోసం మంజూరు చేయడం జరిగింది.10 ఏండ్ల నుండి రేషన్ కార్డు లేని అర్హులైన నిరుపేదలకు ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు జారీ అవుతాయి అన్నారు. అదేవిధంగా కొత్తగా మంజూరైన రేషన్ కార్డ్ లబ్దిదారునితో నిడమానూరు మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణవేణి కాసేపు ముచ్చటించగా పది ఏండ్ల నుంచి రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్నాం మీ కల ఇప్పటికి నెరవేరింది అని స్పెషల్ ఆఫీసర్ కృష్ణవేణితో లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేశారు. రేషన్ కార్డు లేక కిలో బియ్యం 50 రూపాయలకు కొనుకుంటున్నామని మహిళలు తెలియజేశారు. బిఆర్ ఎస్ కు కాంగ్రెస్ పార్టీ కి తేడా ఉందా లేదా అని లబ్ధిదారుని నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యనారాయణ అడగగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎదురుచూపులు మిగిలాయని మహిళ ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటినుండి మీకు అలాంటి ఇబ్బందులు ఉండవని రేషన్ కార్డు ద్వారా ఉచిత బియ్యాన్ని పొందవచ్చు అని కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకు మంచి జరుగుతుందని వారికి తెలియజేశారు. ఇందిరమ్మ ఇండ్లతో సొంత ఇండ్లు లేని నిరుపేదల కల నెరవేరుతుందని ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు విడతల వారీగా వారి అకౌంట్లో డబ్బులు జమవుతాయని దగ్గరుండి సొంత ఇంటి కలను నెరవేర్చుకోవాలని లబ్ధిదారులకు తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద నిడమానూరు తుమ్మడంలో గ్రామంలో సాగుకు ఉన్న ప్రతి ఎకరాకు రూ.12వేల చొప్పున అర్హులైన ప్రతి గుంట భూమికి కూడా రైతు భరోసా అందిస్తాం. ఆదివారం కావడంతో రేపు ఉదయం 11 గంటలకు రాష్ట్ర వ్యాప్తంగా రైతుల ఖాతాలో డబ్బులు జమై ఉంటుంది కావాలంటే తనిఖీ చేసుకోండి. అన్ని పథకాలు ఒకే సారి మొదలుపెట్టడంతో మిగిలి ఉన్న కొన్ని పథకాలు కాలేదని రైతు అడగగా 25 లక్షల మంది రైతులకు త్వరలోనే రాష్ట్ర అందిస్తుందని తెలియజేశారు. రుణమాఫీ రుణప్రభుత్వమాఫీ చేశామని ఇంకొక 30% మంది రైతులు మిగిలి ఉన్నారని వారికి కూడా త్వరలోనే రుణమాఫీ అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణయ్య,ఏవో ముని కృష్ణ , నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యనారాయణ, ఎంపిడిఓ వెంకటేశం,ఏపిఎం లక్ష్మీనారాయణ,ఏపివో శ్రీనివాస్, నాయకులు ,తదితరులు ,పాల్గొన్నారు.

## ఘనంగా నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకలు



*అడ్డగూడూర్ జనవరి 26 (ప్రజా జ్యోతి )*

అడ్డగూడూరు మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పి ఎస్ సి ఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పొలెబోయిన లింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి రాష్ట్ర నాయకులు బాలెంల సైదులు, సింగిల్ విండో వైస్ చైర్మన్ చేడే చంద్రయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటుకాల చిరంజీవి, మోత్కూర్ మార్కెట్ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసారపు శ్రీనివాస్ రెడ్డి, జానకిపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ననుబోతు సమ్మయ్య వార్డ్ మెంబెర్ అంబటి సమ్మయ్య మేకల పవన్, నరేష్, జీవన్,వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేశ రాజధానిలో మోగిన సతీష్ డప్పు

*గరిడేపల్లి, జనవరి 26 (ప్రజాజ్యోతి ):*



దేశ రాజధాని లో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకులకు సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన డప్పు కళాకారుడు జానపద కళా సామ్రాట్ అవార్డు గ్రహీత అమరవరపు సతీష్ కు 2వ సారి అరుదైన అవకాశం దక్కింది.తెలంగాణ మట్టి కళారూపం అయిన డప్పు దరువును దేశ రాజధాని ఢిల్లీ రాష్ట్రపతి భవన్ కర్తవ్య పత్ లో మన ఆదినాదం డప్పు దరువులు వినపించడం జరిగింది.ఈ వేడుకలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్, ఇండోనేషియా దేశ అధ్యక్షుడు ప్రభోవో సుభయాంటో కేంద్ర మంత్రులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.2వ సారి కూడా అవకాశం రావడం పట్ల ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత అందె భాస్కర్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ భారత సంగీత నాటక అకాడమీకి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడి పిల్లలకు సామాగ్రి ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగ నాయక్



*మఠంపల్లి జనవరి 26 ప్రజా జ్యోతి*

మఠంపల్లి మండలం మంచ్యా తండా గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా అంగన్వాడి పిల్లలకు అవసరమయ్యే సామాగ్రిని ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీకి యువ నాయకుడు మాలోతు నాగ నాయక్ ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అంగన్వాడీ టీచర్లు,మాజీ సర్పంచ్లు,ఫీల్డ్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లిలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

*నాంపల్లి, జనవరి,26(ప్రజా జ్యోతి ):*

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో మేరీ స్వర్ణ కుమారి, తహశీల్దార్ కార్యాలయంలో గూగులోత్ దేవ సింగ్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై మొగుళ్ల శోభన్ బాబు, ప్రాథమిక సహకార పరపతి సంఘంలో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ ఆదర్శ పాఠశాల, గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,గ్రంథాలయం గ్రామపంచాయతీ, ఉన్నత పాఠశాల, రాందాస్ తండాలో మాజీ సర్పంచ్ నీలా రవి నాయక్, వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులు భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,జాతిపిత మహాత్మాగాంధీ, భరతమాత చిత్రపటాలకు పూలమాలలు వేసి, జాతీయ పతాకం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఈరోజు చాలా ప్రాముఖ్యమైనటువంటి దినం అన్నారు. బ్రిటిష్ వారి పాలనలో భరతమాతకు సుదీర్ఘ పోరాటం తర్వాత 1947లో దేశం విముక్తి




లభించిందని, 1950లో భారతదేశానికి సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించిందన్నారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ పరిషత్తు ఆమోదించిందని భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు రెండు సంవత్సరాల 11 నెలల,18 రోజులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిర్విరామంగా రచించారని అన్నారు. స్వాతంత్ర సమర యోధుల అడుగుజాడల్లో నడిచి వారి ఆశయాలను అనుగుణంగా నడుచుకొని ,ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ దేశం నాకు ఏమి ఇవ్వలేదని పరాయి దేశాలకు పారిపోకుండా ,ఈ దేశం కోసం మనమేం చేయగలము చేసి చూపించాలని పలువురు అన్నారు. జననీ జన్మ భూమిశ్చ! స్వర్గాదపి గరీయసి! అన్నట్లు కన్నతల్లిని జన్మభూమిని ఎన్నటికీ మరువకూడదన్నారు. ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో చిన్నారులు వివిధ వేషాదారనలో అలరించి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పలు నినాదాలు చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు.

## ప్రజా సంక్షేమ పథకాల కై పైలెట్ ప్రాజెక్టుగా నెమిళ్లగూడెం గ్రామపంచాయతీ ఎంపిక

### ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేసిన చండూర్ ఆర్డీవో శ్రీదేవి

*నాంపల్లి,జనవరి,26(ప్రజా జ్యోతి ):*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు ,కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు పథకాలను ఆదివారం మండల కేంద్రంలోని నెమిళ్లగూడెం గ్రామంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చండూరు ఆర్టీవో శ్రీదేవి హాజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. మండలంలోనీ 32 గ్రామపంచాయతీలలో మొదటి గ్రామంగా నేమిళ్లగూడెం గ్రామపంచాయతీని పైలాన్ ప్రాజెక్టుగా లాంఛనంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఈ గ్రామంలో 189 ఇల్లు ఉన్నాయి. ప్రభుత్వం రేషన్ కార్డులను మూడు రకాలుగా ఎంపిక చేయడం జరిగిందని, అందులో భాగంగా కులగనణ సర్వే లో, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న, ఇటీవల నిర్వహించిన గ్రామ సభలలో లిస్టులలో పేర్లు రానివారిని అన్నింటిని పరిశీలించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డులు 20 కుటుంబాలకు, 21 మందిని రేషన్ కార్డులో యాడ్ చేసినట్లు, రైతు భరోసా కింద 350 మందిని, జాబ్ కార్డు కలిగి ఉండి 20 రోజులు ఉపాధి హామీ పని చేసి, అసలు భూమిలేని కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 32మం




దిని లబ్ధిదారులుగా గుర్తించినట్లు వారికి సంవత్సరానికి రూ.12వేలు చొప్పున మొదటి విడతలో రూ. 6వేల చొప్పున జమ చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు మొదటి విడతలు కొంతమందిని లబ్ధిదారులుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు విడుదలవారీగా అందుతాయని అన్నారు. పై నాలుగు పథకాలు నిరంతర ప్రక్రియలని ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఏ సమస్య వచ్చిన శాంతియుతంగా పరిష్కరించుకోవాలని, వివాదాలకు చోటు లేకుండా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మేరి స్వర్ణకుమారి, మండల తహశీల్దార్ గూగులోత్ దేవా సింగ్, ఎస్సై మొగుళ్ళ శోభన్ బాబు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, ఎంపీఓ ఝాన్సీ, అగ్రికల్చర్ ఏవో శివ, ఏపీవో వెంకటేశం, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, స్థానిక మాజీ సర్పంచ్ మంజుల నారాయణరెడ్డి, నాయకులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయి

### సుబ్బారావు, గోపాల్, మోతి లాల్

*పాలక వీడు, జనవరి 26 (ప్రజా జ్యోతి ):*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టో లో ప్రజలకు చేసిన వాగ్దానాలను అమలు పరిచే క్రమం లో 2 లక్షల రుణ మాఫి, ఉచిత కరెంటు, ఉచిత బస్ ప్రయాణం లాంటి పథకాలు అమలు తరువాత ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం తరువాత మరో నాలుగు పథకాలు అమలు చేయాలని,రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ గృహ నిర్మాణం లాంటి ఈ నాలుగు పథకాలు అమలుకు పైలట్ ప్రాజెక్టు గా ప్రతి దలం నుండి ఒక గ్రామాన్ని ఎన్నుకొని ఈ నాలుగు పతకాలు పూర్తిగా అమలు చేయాలని ముఖ్యమంత్రి,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఆదేశాను సారం ఆదివారం రోజున జాన్ పహాడ్ గ్రామంలో మండల స్పెషల్ అధికారి శంకర్ అధ్యక్షతన లబ్దిదారులకు పత్రాలు పంపిణి కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు, మాజి జడ్ పి టి సి బుజ్జి మోటిలాల్, మాజీ ఎం పి పి గోపాల్, లు మాట్లాడుతూ.. 2006 నుండి 2014వరకు కాంగ్రెస్ పాలనలో ఏ విధంగా ఐతే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు లు, ఇచ్చామో అదేవిధంగా ఇప్పుడు చేస్తామని, ఎవరూ అధైర్యం పడవద్దు అని,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు కులం, మతం,పార్టీలకు అతీతంగా అందుతాయని భరోసా ఇవ్వటం జరిగింది.జాన్ పహాడ్ లో రైతు భరోసా కి 1366మంది కి ఎంపిక అయ్యారని వారిలో రామావత్ కమిలి, రూపావత్ భద్రు, నాగేండ్ల ఆంజనేయులు, కె నాగేశ్వరరావు కి పత్రాలు ఇవ్వగా, ఇందిరమ్మఇళ్ళు 693దరఖాస్తులు చేయగా 270ఇళ్లు మంజూరు కావటం జరిగింది. ఇందుకుగాను 13 కోట్ల 50 లక్షలు శాంక్షన్ అయ్యాయని, లబ్ధిదారులు రామావత్ భిక్య, ఆవులమంద నాగేశ్వరరావు, పేరూరి సరిత లకు పత్రాలు ఇవ్వటం జరిగింది.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు 143దరఖాస్తులకు 50మందిని సెలెక్ట్ చేయడం జరిగింది. 295 మందికి రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని తెలిపారు. తాశీల్దార్ కమలాకర్, ఎం పి డి ఓ లక్ష్మి, ఏ ఓ కళ్యాణ్ చక్రవర్తి, ఏ పి ఓ, కాంగ్రెస్ నాయకులు జితేందర్ రెడ్డి, వెంకటి, సప్పిడి నాగిరెడ్డి, వెం కట్ రెడ్డి,మధు నాయక్,పోతురాజు లక్ష్మి,పంచాయితీ సెక్రెటరీ లు రెవె న్యూ డిపార్ట్ మెంట్ వారు, ప్రజలు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

*నకిరేకల్, జనవరి 26 (ప్రజా జ్యోతి )*



మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్నా రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జ్వాల వెంకటేశ్వర్లు, అంబటి చిరంజీవి డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోనిసంయుక్త కిసాన్ మోర్చా(ఎస్ కె ఎం) పిలుపు మేరకు ఆదివారం అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జ్వాల వెంకటేశ్వర్లు, అంబటి చిరంజీవి మాట్లాడారు. రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీలో సంవత్సరం పాటు రైతులు ఢిల్లీ నగరాన్ని చుట్టుముట్టి ఆందోళనలు నిర్వహించారని తెలిపారు. రైతులకు మోడీ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని, ఆ హామీలను ఇప్పటివరకు అమలు చేయలేదని అన్నారు. అధికారంలోనికి ఏ పార్టీ వచ్చిన రైతుల సమస్యలు పెండింగ్ లోనే ఉన్నాయని, రైతులకు ఇచ్చిన హామీలు ప్రభుత్వాలు నెరవేర్చని మూలంగా రైతులు తీవ్రంగా నష్టపోతు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు మద్దతు ధర చట్టాన్ని అమలు చేయాలన్నారు. రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఉద్యమం అమరులైన రైతు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిలువేరు జానయ్య, గజ్జి రవి, బీరెడ్డి సత్తిరెడ్డి, రావుల లింగయ్య, అంబటి నర్సయ్య, చెరుకు సైదులు, పుట్ట సత్తయ్య, బూడుగు సత్తయ్య, బొల్లెపల్లి వెంకన్న, ఏమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## శ్రీ భవాని కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### శ్రీ భవాని కుమ్మరి సంఘం నూతన కమిటీ ఎన్నిక

*చిట్యాల జనవరి26 ప్రజాజ్యోతి*



చిట్యాల మున్సిపాలిటీలో శ్రీ భవాని కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జనవరి 26 సందర్భంగా సంఘం అధ్యక్షులు కంభంపాటి నరసింహా ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆ సంఘ కార్యాలయం వద్ద ఆ సంఘ కుల పెద్దలతో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ పెద్దల మధ్య సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అరూరి సత్తయ్య, గౌరవ అధ్యక్షులుగా తాడూరి చంద్రం,ప్రధాన కార్యదర్శి రాధారపు గిరి, కోశాధికారిగా ఖమ్మంపాటి మల్లేష్ ,గౌరవ ముఖ్య సలహాదారులుగా అరూరి శ్రీనివాస్, బొడ్డుపల్లి చంద్రశేఖర్, మిడిదొడ్డి శ్రీరాములు, కంభంపాటి నరసింహ, మిడిదొడ్డి కృష్ణమూర్తి, కొలని చెల్మి జంగయ్య,ఉపాధ్యక్షులుగా ఉట్కూరి బాలకృష్ణ, కంభంపాటి సతీష్సహాయ కార్యదర్శులుగా ఖమ్మంపాటి వెంకన్న, సిలువేరు రాజు,కార్యవర్గ సభ్యులుగా కొలను చెల్మి శంకరయ్య, నరుకూరి ఊశయ్య, బొడ్డుపల్లి లింగయ్య, ఆరూరి రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ కమిటీ సభ్యులు మాట్లాడుతూ రానున్న రోజులలో శ్రీ భవాని కుమ్మర సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరం కృషి చేస్తామని అన్నారు. కమిటీని ఎన్నుకున్న శ్రీ భవాని కుమ్మరి సంఘం కుల పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం సభ్యులు ఏరుకొండ బిక్షం, రాదారపు సత్తయ్య, రాధారపు వెంకన్న, బేక్కంటి సత్తయ్య, అరూరి నరసింహ, గుడిమెట్ల రాదయ్య, కొలను చెలిమి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుండాల మండలంలో ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

*యాదాద్రి భువనగిరి, జనవరి 26(ప్రజా జ్యోతి )*

గుండాల మండలంలోని వివిధ గ్రామాలతో పాటు గుండాల మండల కేంద్రంలో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో ముస్తాబై ఆయా కార్యాలయాల వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జల కుమారి ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి విష్ణువర్ధన్ రెడ్డి స్థానిక ప్రెస్ క్లబ్బులో సిరిపురం దశరథ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి పరమేశ్వర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై జి సైదులు సింగిల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ లింగాల భిక్షం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హైమావతి కస్తూర్బా బాలికల పాఠశాలలో ఎస్ఓ విజయలక్ష్మి మండల ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ రాము చేనేత సహకార సంఘం లో చైర్మన్ దుడక ఉప్పలయ్య విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ నరసింహ రైతు వేదిక వద్ద ఏ ఈ ఓ క్రాంతి మండల పార్టీ అధ్యక్షులు ఏలూరు రాంరెడ్డి ఎండి ఖలీల్ గ్రామ శాఖ అధ్యక్షుడు అనపర్తి యాదగిరి మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి ఇమ్మడి దశరథ మధ్య పురం రాజు మద్దుల బాల్ రెడ్డి మల్లేష్ కో ల్కొండ రాములు శీను గిరకత్తుల మాదరబోయిన శీను అనపర్తి బిక్షం తదితరులు పాల్గొన్నారు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## సిపిఎం రాష్ట్ర మహాసభల్లో నకిరేకల్ నియోజకవర్గ ప్రతినిధులు



*నకిరేకల్, జనవరి 26 (ప్రజా జ్యోతి )*

ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి లో జరిగే సిపిఎం తెలంగాణ 4వ రాష్ట్ర మహాసభల్లో నకిరేకల్ నియోజకవర్గం నుండి పదిమంది ప్రతిరోజు హాజరయ్యారు. ఈ మహాసభలో గత కార్యక్రమాల సమీక్షించుకొని భవిష్యత్తు పోరాటాలకు పలు తీర్మానాలు చేయునట్లు వారు తెలిపారు. ఈ మహాసభలకు జాతీయ నాయకులు హాజరైనట్లు తెలిపారు. ఈ మహాసభలకు హాజరైన వారిలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కందాల ప్రమీల, జిల్లా కమిటీ సభ్యులు, జిట్ట నగేష్, పెంజర్ల సైదులు, బోజ్జ చిన్న వెంకులు, అవిశెట్టి శంకరయ్య, రాచకొండ వెంకన్న గౌడ్, చింతపల్లి బయన్న, జిట్ట సరోజ, మల్లం మహేష్, నాగమణి పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు



*నకిరేకల్, జనవరి 26 (ప్రజా జ్యోతి )*

పట్టణంలోని కార్పెంటర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు నిర్వహించారు. విశ్వకర్మ కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటు చేసిన జాతీయ జెండావిష్కరణను ఆ సంఘం అధ్యక్షులు దిగోజు వెంకటాచారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం కోశాధికారి పగిడోజు మహేంద్ర చారి ఉపాధ్యక్షులు తాడోజు నాగార్జునచారి, కార్యదర్శి గడగోజు విశ్వజ్ఞాచారి చారి, సహాయ కార్యదర్శి తుంగతుర్తి నర్సంహ్మాచారి, గౌరవ అధ్యక్షులు సంకోజు నర్సయ్య , తాడికొండ లక్ష్మయ్య గడగోజు నరసింహచారి, మోరోజు ధనుంజయ్యచారి, మోపూరి చంద్ర మౌళి, మునగంటి రామబ్రహ్మాచారి, చౌడోజు వెంకటేశ్వర్లు, తాటికొండ సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు కె.సైదాచారి, జీ.సతీషు, యం.బ్రహ్మాచారి, జి. రవీంద్రచారి, ఉపేందరచారి, బ్రహ్మాచారి యం.జలెందరచారి, బసవోజు నాగచారి , బసవోజు శ్రీనివాసచారి, రామ్మూర్తి, పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం వేడుకలు



*నకిరేకల్, జనవరి 26 (ప్రజా జ్యోతి )*



పట్టణంలో ఆదివారం వీధి వీధినా ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిపారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్, తాహసిల్దార్ కార్యాలయం, ఎంపిడిఇఓ, ఆఫీస్ మున్సిపల్ ఆఫీస్, పోలీస్ స్టేషన్, ఉద్దీపన పాఠశాల, ప్రభుత్వ ప్రైవేటు స్కూల్స్ కాలేజీలు ఇందిరాగాంధీ సెంటర్ మరి కొన్ని ప్రదేశాల్లో జాతీయ జెండా ను ఎగరవేశారు. పలుచోట్లలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరే శం పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో బిసి కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంబయ్య, మేనిఫెస్టో నెంబర్ చామల శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు , మున్సిపల్ వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమా కృష్ణమూర్తి, కౌన్సిలర్లు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్ కు ప్రశంసా పత్రం




**తుంగతుర్తి, జనవరి 26, (ప్రజా జ్యోతి);**

తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్ కు ఆదివారం 76 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ మేరకు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఎస్సైలు, పోలీస్ సిబ్బందితో పాటు పలువురు సీఐను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**తుర్కపల్లి మండలం ,జనవరి 26 (ప్రజా జ్యోతి )**

తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దేశ నాయక్ ఎంపీడీవో కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్ కుమార్ పోలీస్ స్టేషన్లో ఎస్సై తక్యుద్దీన్ పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం శ్రీనివాస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రుచిరా రెడ్డి పశు వైద్యశాలలో డాక్టర్ రామచంద్ర రెడ్డి వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో ఉమాశ్రీ విద్యుత్ సబ్స్టేషన్లో ఏ ఈ బిక్షపతి ఐకెపి కార్యాలయంలో ఏపీఎం యాదగిరి ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ మాలతి గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి శైలజ కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ బిజెపి మండల పార్టీ కార్యాలయంలో శత్రు నాయక్ నాయక్ టిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం లో అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి విశ్వ భారత్ గ్లోబల్ స్కూల్లో ప్రిన్సిపల్ సకినాల వెంకటప్రసాద్, ప్రధాన చౌరస్తాలో లంబడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ ,అన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి ఎంపీ ఓ వెంకటేశ్వర్లు సూపరిండెంట్ వినోద్ రెడ్డి డిప్యూటీ తాసిల్దార్ కల్పన ఆర్ఐలు జహంగీర్ రఘు రామారావు సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ అన్ని శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

**నిడమనూరు,జనవరి26(ప్రజాజ్యోతి):**

నిడమనూరు మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఆదివారం ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలోని నిడమనూరు మున్సిపల్ కోర్ట్ జడ్జీ స్వప్న,ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడిఓ వెంకటేశం,తహశీల్దార్ కార్యాలయంలో కృష్ణయ్య,పోలీస్ స్టేషన్ ఎస్ఐ గోపాల్ రావు,వ్యవసాయ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ అంకతి సత్యనారాయణ, ఎంఈవో కార్యాలయంలో వెంకన్న నాయక్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అరవింద్ ,నిడమనూరు పిఏసిఎస్ కార్యాలయంలో, సీఈవో జానయ్య,వెనిగండ్ల పిఏసిఎస్ చైర్మన్ కొప్పోలు వెంకట రామారావులు జెండాలను ఆవిష్కరించారు.అదేవిధంగా మండలంలోని రాజన్నగూడెం, ఊట్కూరు, ముకుందాపురం,నందికొండవారి గూడెం, వెనిగండ్ల, వేంపాడు,పార్వతీపురం,తుమ్మడం,నిడమనూరు,నారమ్మగూడెం,మారుపాక ,ముప్పారం,వివిధ గ్రామాలల్లో సెక్రెటరీ లు జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా మహనీయుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నంది





కొండ రామేశ్వరిమట్టారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి బైరెడ్డి వెంకట్ రెడ్డి , మాజీ ఎంపిటిసి లు మజ్జిగపు లక్ష్మీ వెంకట్ రెడ్డి,చింతమల్ల ప్రమిల వెంకన్న, మాజీ సర్పంచ్ లు ముంగి జ్యోతి శివమారయ్య యాదవ్, మాజీ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు పోలే డేవిడ్ ,మాజీ సర్పంచ్ నర్సింగ్ విజయ్, అర్వస్వాతి ఆశోక్, గోపు లక్ష్మీ వెంకటరమణ రెడ్డి,పాతులోతు విజయ విజయ్ కుమార్, మహేష్,బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ రమేష్, బ్యాంక్ సిబ్బంది, పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఎగరవేసిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు

**మల్లేపల్లి, జనవరి 26,(ప్రజా జ్యోతి):**

కొండమల్లేపల్లి మండల పట్టణ కేంద్రంలోని బంజారా భవన్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మల్లేపల్లి మండల బంజారా సేవా సంఘం అధ్యక్షులు రమావత్ లాలునాయక్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా బంజారా సంఘం అధ్యక్షులు లాలునాయక్ మాట్లాడుతూ.. భారత దేశ పౌరులందరికి సమాన హక్కులు కల్పిస్తూ ప్రతి పౌరుడు ఆత్మగౌరవంతో జీవించడం కోసం అవకాశం కల్పించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబెడ్కర్ రచించిన ప్రపంచంలో కెల్ల అతిపెద్ద భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన శుభ సందర్బంగా భారత ప్రజలకు,తెలంగాణ ప్రజలకు దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు, మల్లేపల్లి మండల ప్రజలందరికి 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లేపల్లి మండల అన్ని పార్టీల నాయకులు, కులాలకు మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేస్తాం

**తుర్కపల్లి మండలం ,జనవరి 26 (ప్రజా జ్యోతి )**

ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేస్తామని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి అన్నారు .ఆదివారం తుర్కపల్లి మండలం కోనాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా లబ్ధిదారులకు మంజూరి ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 కే గ్యాస్ సిలిండర్ తో పాటు నాలుగు సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్టు తెలిపారు. కోనాపూర్ గ్రామంలో 25 రేషన్ కార్డులు, 29 మందికి ఇందిరమ్మ ఇండ్లు, 571 మందికి రైతు భరోసా, ఇద్దరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులను ఎంపిక చేసి ఉత్తర్వులను అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్ కుమార్ ,ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఏవో ఉమా శ్రీ, డిప్యూటీ తాసిల్దార్ కల్పన, సూపరిండెంట్ వినోద్ రెడ్డి, ఏపీవో లింగంపల్లి నరసయ్య, ఏఈ రమాపతి ,ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, మాజీ ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, మోహన్ బాబు నాయక్, బిసి సెల్ అధ్యక్షుడు రామగౌని వెంకటేష్, యూత్ మండల అధ్యక్షుడు వల్లపు రమేష్, ఏఎంసీ డైరెక్టర్ పట్టు నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సౌన్నాయిల రఘు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండా ఎగురవేసిన ఎమ్మార్వో,ఎంపీడీవో,ఎస్ఐ

**గరిడేపల్లి,జనవరి 26(ప్రజా జ్యోతి):**

గరిడేపల్లిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో 76 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ చలికంటి నరేష్, మండల రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మార్వో బండ కవిత,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆర్ సరోజ లు జాతీయ జెండా ఎగురవేసి 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు.స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింస,శాంతి, సంఘీభావం,సార్వత్రిక సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నారన్నారు.రాజ్యంగా సృష్టికర్త అంబేద్కర్ స్ఫూర్తితో దేశ ఐక్యతను చాటుతూ ప్రతి ఒక్కరు గణతంత్ర వేడుకలను జరుపుకోవాలని సూచించారు. వాసవి క్లబ్,గరిడేపల్లి యూత్ ఆధ్వర్యంలో వారు కూడా జెండా ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి,మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాద్, పోలీస్ స్టేషన్,ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.











# డ్రైవరన్నా....! నీ కుటుంబం ఎదురుచూస్తుంటుంది.... నిబంధనలు పాటిస్తూ క్షేమంగా చేరన్నా....!!

**– జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**– ఆటో డ్రైవర్లకు లైసెన్స్, యూనిఫామ్ అందించే బాధ్యత నాది..**

**– మీ సమస్యలు సీఎం దృష్టికి తీసుకు వెళ్తా... ఇందిరమ్మ ఇల్లు అందజేస్తాం**

*మిర్యాలగూడ, జనవరి 26,( ప్రజాజ్యోతి ):*

వాహనంతో రోడ్డు ఎక్కిన ప్రతి డ్రైవర్ ఇంటిదగ్గర తమ కుటుంబం ఎదురు చూస్తూ ఉంటుందనే ఆలోచనతో... క్షేమంగా ఇంటికి చేరేందుకు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితమైన డ్రైవింగ్ చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ )కోరారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు మితిమీరిపోతున్నాయని,ఆటో డ్రైవర్లు లైసెన్స్ లేకుండా ఆటోలను నడపవద్దన్నారు. లైసెన్స్ లేని ఆటో డ్రైవర్లకు తన సొంత ఖర్చుతో లైసెన్సులు, యూనిఫారాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ట్రాఫిక్ రూల్స్ పాటించే విషయంలో అధికారులకు పూర్తిగా సహకరించాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించే విషయంలో మిర్యాలగూడ ఆటో డ్రైవర్ రాష్ట్రానికి ఆదర్శంగా ఉండాలన్నారు. మిర్యాలగూడ అభివృద్ధిలో సామాజిక సేవలో ఆటో డ్రైవర్లు తమ వంతు కృషి చేయాలన్నారు. అర్హులైన ఆటో డ్రైవర్ల అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేలా కృషి చేస్తానన్నారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తామంటూ ప్రతిజ్ఞ చేయించారు. మిర్యాలగూడలోని ఆటోలకు గుర్తింపు నెంబర్లు వేశారు. సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ వాణి, మిర్యాలగూడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లాల్ కోట వీరస్వామి, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే



*తిరుమలగిరి జనవరి 26 (ప్రజాజ్యోతీ )*

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తొర్రూర్ రోడ్డు సమీపంలో ఉన్న మండల ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రిక విలేకరులందరూ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను పత్రికల ద్వారా వివరిస్తూ సామాన్య ప్రజలకు అందేలా కృషి చేయాలని అన్నారు అలాగే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను అధికారులతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ప్రజా వాయిస్ ఎడిటర్ భైరబోయిన వెంకటేశ్వర్లు ,తెలంగాణ సాక్షి ఎడిటర్ కందుకూరు లక్ష్మయ్య మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మల్లెపాక కృష్ణ ప్రధాన కార్యదర్శి బి రాములు నాయక్ ఉపాధ్యక్షులు షేక్ చాంద్ పాషా, కొమ్ము ప్రవీణ్ కోశాధికారి లింగాల సురేష్ నిమ్మల వీరస్వామి, భేతు ప్రవీణ్ ,పోతరాజు కృష్ణ, మల్లేష్ మురళి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీ పడకుండా అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నాం

**– గణతంత్ర వేడుకల్లో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్**



*మిర్యాలగూడ, జనవరి 26,( ప్రజాజ్యోతి ):*

విధి నిర్వహణలో రాజీ పడకుండా అంకితభావంతో పనిచేస్తున్నామని, తమ దృష్టికి వచ్చిన అక్రమాలపై ఉక్కు పాదం మోపుతున్నామని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. ఆదివారం స్థానిక సబ్ కలెక్టరేట్ లో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలోని ఆబాది, ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా ఉన్న నిర్మాణాలు తొలగించడం జరిగిందన్నారు. మిర్యాలగూడ పట్టణం, మిర్యాలగూడ, దామరచర్ల, నిడమనూరు మండలాల్లో ఎటిటిఐ భూములను స్వాధీనం చేసుకున్నామని, రక్షణ చర్యలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామని, కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తిరుమలగిరి సాగర్ మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా సర్వే నిర్వహించి 2723 మంది 2364 ఎకరాలలో చట్ట విరుద్ధంగా ధరణి లో ఉన్న నమోదును తొలగించామని తెలిపారు. ధరణి పెండెన్సీ 80 శాతం ఉండేదని దానిని తగ్గించామని తెలిపారు. మిర్యాలగూడ డివిజన్ సీనియర్ సిటిజన్ సమస్యలుఅధికంగా ఉన్నవని పరిష్కరించామని తెలిపారు. రాజీవ్ చౌక్ నుండి రంగన్న కాలనీ రోడ్డు వరకు రోడ్డు వెడల్పు పనులు చెప్తున్నామని ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం డివిజన్, కార్యాలయ అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, తహసిల్దార్ హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ మరియు కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్న మల్లేపల్లి ఎస్ ఐ రామ్మూర్తి

*మల్లేపల్లి,జనవరి 26, ( ప్రజా జ్యోతి ):*



కొండమల్లేపల్లి మండలంలో ప్రజలకు అందించిన సేవలు గుర్తించి, అలాగే ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పలు ప్రతిష్టాత్మక సర్వేలలో ఉత్తమ ప్రతిభకనబరిచినందుకు గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా జిల్లా ఎస్పీ మరియు కలెక్టర్ చేతుల మీదగా ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్న కొండమల్లేపల్లి మండల ఎస్సై రామ్మూర్తి గారిని మండల ప్రజలు ,నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించారు.

## వేద స్మార్త పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

*మఠంపల్లి జనవరి 26 ప్రజా జ్యోతి*



76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మఠంపల్లి మండలం మట్టపల్లి క్షేత్రంలో ఉన్న వేద స్మార్త పాఠశాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.పాఠశాల ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్య స్వామి జండా కార్యక్రమాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వేద స్మార్త పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పైలెట్ ప్రాజెక్ట్ ఎంపికైన గరిడేపల్లి గ్రామం

**లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ – తహసీల్దార్ బండ కవిత**



*గరిడేపల్లి,జనవరి 26(ప్రజా జ్యోతి ):*

రాష్ట్ర ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నాలుగు సంక్షేమ పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు తహసీల్దార్ బండ కవిత పంపిణీ చేశారు.రేషన్ కార్డుకి1527 దరఖాస్తులకు 290 మందికి,ఇందిరమ్మ ఇండ్లకి 2596 కి 635 మందికి,ఆత్మీయ భరోసాకి 413 కి 186 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు.రైతు భరోసా కింద గ్రామంలో 7045 ఎకరాల సాగు భూమిని గుర్తించి 3053 మంది రైతులకు 4 కోట్ల22 లక్షల70 వేల రూపాయలను నేడు రైతు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు.గ్రామానికి చెందిన ప్రధాని సైదులుతో పాటు మరికొందరు ఒకసారిగా లేచి సంక్షేమ పథకాలను పేదవాళ్లకు ఇవ్వకుండా ఉన్నోళ్ళకి ఇస్తున్నారని,అర్హత ఉండి లిస్టులో పేరు రాని లబ్ధిదారులు ఇదెక్కడి న్యాయమని అధికారులను నిలదీశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంజన్ రెడ్డి,మండల స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్ ప్రసాద్ ఎంపీడీవో ఆర్.సరోజ,ఎంపీఓ హరి సింగ్,ఏపీఓ సురేష్,ఏవో ప్రీతమ్ కుమార్,పంచాయతీ సెక్రెటరీ నాగేశ్వరరావు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి బీదవానికి ఇల్లు రేషన్ కార్డు సంక్షేమ పథకాలు

*రామన్న పేట జనవరి 26 ప్రజా జ్యోతి*

కాంగ్రెస్ పార్టీ అర్హులైన ప్రతి బీద లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించే దిశగా మా ప్రభుత్వం పని చేస్తుందని నిరుపేద సంక్షేమే మా ప్రభుత్వ లక్ష్యమని నిజమైన లబ్ధిదారునికి న్యాయం చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం రామన్నపేట మండలంలోని ఉత్త టూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు లబ్ధిదారులకు నియామక పత్రాలు అందజేశారు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ పథకాలు ప్రారంభించడం చాలా సంతోషకరమైన పేద ప్రజల కండ్లలో ఆనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ బిక్షం రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, తహసిల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో యాకూబ్ నాయక్, నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, జింకల ప్రభాకర్, నర్సిరెడ్డి, ఎండి రేహాన్, గోదాసు పృథ్వీరాజ్,ఎండి అక్రమ్, సాల్వేరు లింగం, ప్రభుత్వ అధికారులు గ్రామ పెద్దలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## ఉత్తమ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా ప్రశంసా పత్రం అందుకున్న ప్రదీప్ రెడ్డి



**మఠంపల్లి జనవరి 26 ప్రజాజ్యోతి**

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మఠంపల్లి మండల బీట్ ఆఫీసర్ ప్రదీప్ రెడ్డి ఉత్తమ ప్రశంసా పత్రాన్ని ఆయన చేసిన కృషి, విశేషమైన సేవలు మరియు విశిష్ట సేవలకు గుర్తింపుగా యాదాద్రి సర్కిల్ సిఎఫ్ శ్రావణి చేతుల మీదుగా ఆదివారం నల్గొండ కేంద్రంలో అందుకున్నారు.ఈ సందర్భంగా డీఎఫ్ఓ ఆనంద్ రెడ్డి,ఎఫ్ఆర్ఓ సతీష్ కుమార్ నా యొక్క విశిష్ట సేవలను గుర్తించినందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## బి ఆర్ టి యు ఆటో మోటార్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎండి వాజీద్

### నియామక పత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



**మిర్యాలగూడ, జనవరి 26,( ప్రజాజ్యోతి ):**

టిఆర్ఎస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం బి ఆర్ టి యు ఆటో మోటార్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఎండి వాజిద్ ను నియమిస్తూ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలిచ్చారు. మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు నియామక పత్రాన్ని వాజిద్ కు అందజేశారు. ఈ సందర్భంగా వాజిద్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఇలియాస్ ఖాన్, అంజయ్య, ఐల వెంకన్న, మొండి కత్తి లింగయ్య ఉన్నారు.

## అంత్యక్రియలో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### – మృతుని కుటుంబ సభ్యులను పరామర్శ



**చౌటుప్పల్, జనవరి 26 ( ప్రజా జ్యోతి )**

అమెరికాలో గత వారం రోజుల క్రితం దుండగుల కాల్పులలో మృతి చెందిన కొయ్యడ రవి తేజ గౌడ్ అంత్యక్రియలు ఆదివారం చౌటుప్పల్ మండలం కోయ్యలగూడెంలో జరిగాయి. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంత్యక్రియలో పాల్గొని కొయ్యడ రవితేజ మృదేహానికి పూలమాలు వేసే నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, పబ్బు రాజు గౌడ్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, పెద్దగోని రమేష్ గౌడ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రగుంట వెంకటేష్, సూరకంటి మోహన్ రెడ్డి, వరకాంతం జంగా రెడ్డి, అల్లాపురం మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి, ఎల్లం బావి మాజీ సర్పంచ్ గుర్రం కొండయ్య, కంది భూపాల్ రెడ్డి,పాలాది బిక్షపతి, జెల్ల వెంకటేశం, గడ్డం జయశంకర్, నామని భాస్కర్, బొడ్డు పరమేష్,యేల్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులలో విద్యార్థుల ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యం

### రణపంగు ప్రవీణ్ కుమార్



**కోదాడ టౌన్, జనవరి 26 ( ప్రజాజ్యోతి ):**

ప్రభుత్వ బడులలో విద్యార్థుల ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యం అని ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ హైదరాబాద్ లో రికవరీ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న రణపంగు ప్రవీణ్ కుమార్, సహోదరుడు రణపంగు నవీన్ కుమార్ లు ఆదివారం అన్నారు.76 వ గణతంత్రం దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ కాలనీ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పుస్తకాలు, గైడ్స్, పరీక్షా సామాగ్రి అందించి వారిని అభినందించి మాట్లాడారు. కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని తెలిపారు. పరీక్షల్లో మంచి మార్కులు తీసుకువచ్చి పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని సూచించారు. అనంతరం ప్రవీణ్ కుమార్ ని ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు బెజవాడ శ్రావణ్, ప్రధానో పాధ్యాయులు కృష్ణారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కోదాడ టౌన్ ,జనవరి 26 (ప్రజా జ్యోతి ):**

గణతంత్ర దినోత్సవం వేడుకలను ఆదివారం ఆర్.ఎం.పి కందుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో కోదాడ మండల పరిధిలోని అల్వాలాపురం ప్రాథమిక ఉన్నత పాఠశాల లో విద్యార్థి, విద్యార్థినిలకు నోట్ బుక్స్, పెన్నులు స్వీట్స్ పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మీసాల శోభారాణి, కార్యదర్శి సిహెచ్. రమాదేవి, ఉపాధ్యాయులు రామకృష్ణ, కమల, స్మైలీ, మద్దాల అప్పారావు, పోతురాజు హరి కృష్ణ, మద్దెల వీరబాబు, పోతురాజు ఆదినారాయణ, కంబాల స్వామి, రమేష్, పోతురాజు శ్రీనివాస్, వెంకటనారాయణ, అంబేద్కర్ యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ పద్మావతి దంపతుల చిత్రపటాలకి పాలాభిషేకం



**పాలక వీడు, జనవరి 26( ప్రజా జ్యోతి ):**

ఆదివారం రోజు నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలులో పాలకీడు మండలం లో జానపహాడ్ గ్రామాన్ని సాచురేటెడ్ విలేజ్ గా ఎంపిక చేసినందుకు జానపహాడ్ గ్రామ ప్రజలు రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖా మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉత్తమ్ పద్మావతి దంపతుల చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ వి.సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మోతిలాల్, జితేందర్ రెడ్డి, సప్పిడి నాగిరెడ్డి, ఉపేందర్, జ్యోతి, కూరపాటి శ్రీనివాస రావు, పేరూరి నాగయ్య,వెచ్చల శ్రీకాంత్,అంబటి శేషు, ఎస్ కె.సైదులు,బాలసైదా, ఉబ్బేపల్లి మల్లేష్, చంటి, మంద సైదులు, రామావత్ కృష్ణ, అలాఉద్దీన్,దావీదు, సుబ్బు గౌడ్, రమేష్ పాల్గొన్నారు.

## రాజన్నగూడెం అంగన్వాడీ టీచర్ కు ఉత్తమ అంగన్వాడీ టీచర్ ప్రశంసా పత్రం



**నిడమనూరు,జనవరి 26, (ప్రజాజ్యోతి )**

నిడమనూరు మండలంలోని రాజన్నగూడెం గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ కు ఆదివారం 76 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ మేరకు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , జిల్లా వెల్ ఫేర్ ఆఫీసర్, ఐసిడిఎస్ కృష్ణవేణిల చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు అభినందించి శుభాకాంక్షలు ,తెలిపారు.

## మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కోదాడ టౌన్, జనవరి26 ( ప్రజా జ్యోతి ):**

మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రమాదేవి జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ స్వామి రెడ్డి ప్రమీల మాట్లాడుతూ మున్సిపాలిటీ పాలకవర్గం ముగుస్తున్నదని తెలిపారు. ఎవరినైనా బాధించి ఉంటే క్షమించాలి అని కోరారు. మున్సిపల్ అధికారులలో వీరయ్య, యాదగిరి లు ఎల్లప్పుడు సహకరించారని కొనియాడారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా మున్సిపల్ అధికారులకు సిబ్బందికి మిఠాయి పంచారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు నూతన వస్త్రాలు, సబ్బులు నూనే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వర రావు, కౌన్సిలర్లు ,మున్సిపల్ సిబ్బంది ,కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మఠంపల్లి జనవరి 26 ప్రజాజ్యోతి**

మఠంపల్లి మండలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఆదివారం ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ స ంద ర్భంగా మండలంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడిఓ బాణాల శ్రీనివాస్,తహశీల్దార్ కార్యాలయంలో మా ఊరి మంగ,పోలీస్ కార్యాలయంలో ఎస్సై బాబు,వ్యవసాయ కార్యాలయంలో ఏఈఓ శ్రావ్య,ఎంఈవో కార్యాలయంలో వెంకటాచారి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సుధాకర్ నాయక్,పిఏసిఎస్ కార్యాలయంలో సీఈవో తిరుపతయ్య,మహిళా శిశు సంక్షేమ కార్యాలయంలో ఏపిఎం సౌజన్య లు జెండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అదేవిధంగా మహనీయుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో ఉమా, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చలకురి బాబు,మాజీ సర్పంచ్ కృపానందం,డీసీబీబీ జిల్లా కొమ్ము కరుణా సైదులు,పంచాయతీరాజ్ అధికారులు,రెవెన్యూ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవపంగు ప్రసాద్, పాల్గొన్నారు.

## ఆంజనేయులు కుటుంబానికి ఆర్థిక సహాయం



**రామన్న పేట జనవరి 26 (ప్రజాజ్యోతి)**

మండల కేంద్రంలోని బిసి కాలనీ కి చెందిన కాలేరు ఆంజనేయులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.నిరుపేద కుటుంబానికి చెందిన ఆంజనేయులు మండల కేంద్రంలో ని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో గత కొన్ని సంవత్సరాలుగా అటెండెర్ గా పనిచేశారు. ఆంజనేయులు మృతి చెందడంతో వృద్ధాప్యం లో ఉన్న ఆయన తల్లికి చేయూత నివ్వడానికి పాఠశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు తమవంతు గా 80 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి, డైరెక్టర్లు జెల్ల వెంకటేశం, ఊట్కూరి నర్సింహ, జేవీఎస్ మణి, ఎమ్ డి అజీమొద్దీన్, గ్రామ పెద్దలు బట్టె కృష్ణమూర్తి, సాల్వేరు అశోక్, గోదాసు పృధ్విరాజ్, ఆముద లక్ష్మణ్, బూరుగు వెంకటేష్, సాల్వేరు లింగం, జాడ సంతోష్, అక్కేనపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ స్పెషల్ ఆఫీసర్ రవి నాయక్

### పైలట్ ప్రాజెక్టుగా రఘునాథపాలెం



**మఠంపల్లి జనవరి 26 ప్రజా జ్యోతి**

అర్హులైన ప్రతి పేదవారికి తెలంగాణ ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తామని మండల ప్రత్యేక అధికారి రవి నాయక్ అన్నారు.ప్రజాపాలన నాలుగు పథకాల అమలులో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా మఠంపల్లి మండలంలో రఘునాథపాలెం గ్రామంలో ఆదివారం అర్హులైన లబ్ధిదారులకు నాలుగు పథకాలు సంబంధించిన దృవీకరణ పట్టాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన లో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని అన్నారు.నూతన రేషన్ కార్డులు 339,ఇందిరమ్మ ఇళ్లు 452,ఆత్మీయ భరోసా 130,రైతు భరోసా ద్వారా 1266 లబ్ధిదారులకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లావూరి మంగ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాణాల శ్రీనివాస్,వ్యవసాయ అధికారి శ్రీనివాస్,ఏపీవో ఉమా,పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ నాయక్,పిఎస్ఎస్ చైర్మన్ రామచంద్రయ్య,మండల స్థాయి,గ్రామ స్థాయి నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తంగేళ్ల పల్లి శ్రీవాణి రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**భువనగిరి, జనవరి26 (ప్రజాజ్యోతి)**

భువనగిరి,పట్టణంలోని 35వ వార్డ్ కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలు ఉంచడం జరిగింది. జాతీయ పతాకం ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి మాట్లాడుతూ,భారతదేశ స్వాతంత్ర్యం,స్వేచ్ఛ కోసం పోరాడిన యోధుల వారసత్వాన్ని మనం గౌరవిద్దాం.దేశ భవిష్యత్తును రూపొందించడంలో యువత తమ పాత్ర ప్రతిబింబించే విధంగా,యువ పౌరులుగా భవిష్యత్తు నాయకులుగా దేశ అభివృద్ధి సంక్షేమం ఆలోచనలు ప్రజాస్వామ్యం, న్యాయం,సమానత్వం, లాంటి ఆదర్శాలను రాబోయే తరాలకు చాటి చెప్పేలా దేశ పురోగతికి కృషి చేయడానికి యువత ముందుండాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులు పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చిన శుభ దినమనిభారత రాజ్యాంగాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క,పౌరుని మీద ఉన్నదని అన్నారు.కాంగ్రెస్



పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బడుగు బలహీన పేద వర్గాలకు సంక్షేమం, అభివృద్ధి కోసం,6 గ్యారంటీ పథకాలను 500 కే వంట గ్యాస్, గృహ జ్యోతి పథకంలో 200 యూనిట్లు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు, పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా లాంటి అనేక సంక్షేమ పథకాల తో కాంగ్రెస్ ప్రజా పాలనలో మరో ముందడుగు వేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్త బాలరాజ్, మాటూరి అశోక్,చాంద్ భాయ్ సలావుద్దీన్,రంగా కృష్ణ బిల్దే ఎల్లయ్య,అంజన్ కుమార్ హమీద్ భాయ్,చింతల లక్ష్మీ నారాయణ,వరాలు లక్ష్మి, మహిళలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కోతులపురం గ్రామంలో నూతన పథకాల పంపిణీ



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 26, (ప్రజాజ్యోతి) :**

సంస్థాన్ నారాయణపురం మండలం కోతులపురం గ్రామంలో ఆదివారం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పథకాలను లబ్ధిదారులకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం మండలానికి ఒక గ్రామం చొప్పున నాలుగు పథకాలను ప్రవేశపెట్టి అందజేయాలని నిర్ణయించింది. అందులో భాగంగా మండలంలో కోతలాపురం గ్రామాన్ని ఎంపిక చేశారు. ఆదివారం రైతు భరోసా పథకంలో 294 మందికి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో 43 మందికి, రేషన్ కార్డులు 87 మందికి, ఇందిరమ్మ ఇండ్లు 44 మందికి ఎంపిక చేసి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ బి జయశ్రీ, ఎంపీడీవో ప్రమోద్ కుమార్, తహసిల్దార్ ఎం కృష్ణ, ఏవో వర్షిత, ఎంపీ ఓ నరసింహారావు, ఏపీవో ప్రశాంతి, పంచాయతీ కార్యదర్శి దశరథ ఉపాధి హామీ సిబ్బంది రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు ఒగ్గు సోమన్న



**పెన్ పహాడ్ మండలం జనవరి 26(ప్రజా జ్యోతి);**

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని మండల ప్రెస్ క్లబ్ కార్యాలయం ఎదుట ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వగ్గు సోమన్న జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే నేడు సమాజంలో అందరికీ సముచితమైన గౌరవం దక్కుతుందని అన్నారు. 1950 జనవరి 26న రాజ్యాంగ అమలులోకి వచ్చి సబ్బండ వర్గాల ప్రజలకు మేలు చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ధనియాకుల వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు చలగంటి పుల్లారావు,చట్టు వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులు నల్లగంతుల సైదులు,తుమ్మ కొమ్మ సంజయ్, మచ్చ మహేష్,కీర్తి,యలమంచయ్య, మీసాల నాగయ్య,బొల్లికొండ వీరస్వామి,నన్నెపంగ నవీన్, గంగారపు హరికృష్ణ, జయరామకృష్ణ,సయ్యద్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంతోనే సంక్షేమం..



**హాలియా, జనవరి26 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన నాలుగు పథకాలు అయినటువంటి రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జనవరి 26 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే కార్యక్రమంలో భాగంగా అనుముల మండలంలో కొరివెని గూడెం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు అధికారులు ఎంపిక చేశారు. ఆదివారం ప్రజా పాలన – గ్రామ సభ ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి హాజరై అర్హులందరికీ దృవీకరణ పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో స్పెషల్ అధికారి బిక్షపతి,మండల తహసిల్దార్ యం.రఘు,ఎంపిడివో సుజాత,ఏవో సరిత,కాంగ్రెస్ నాయకులు చింతల చంద్రారెడ్డి,పిల్లి ఆంజనేయులు,పసునూరి కిరణ్ రెడ్డి,నకిరేకంటి సైధులు,అంజి, నరసింహా,వెంకన్న,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చింతలపాలెం జనవరి 26 (ప్రజా జ్యోతి) :**

చింతలపాలెం మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల వ్యాప్తంగా పలు మండల ప్రభుత్వ కార్యాలయాల్లో, పలు గ్రామ పంచాయతీ కార్యాలయల్లో, పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చింతలపాలెం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ తుమ్మల సురేందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భూపాల్ రెడ్డి, చింతలపాలెం పోలీస్ స్టేషన్ లో ఎస్సై అంతి రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో పండగ వాతావరణం నెలకొంది. ఆయా కార్యక్రమాల్లో డీసీసీబీ డైరెక్టర్ వేములూరి రంగాచారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరాల కొండ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, అర్ఐ ఆత్రేయ, వాసు, మోర్తాల సీతారెడ్డి, ఉస్తేల నారాయణరెడ్డి, మోర్తాల వెంకటరెడ్డి, గుడిసె వెంకటరెడ్డి, సుందరమౌలేశ్వర్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



**చింతలపాలెం జనవరి 26 (ప్రజాజ్యోతి)**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ సంస్థాగత నిర్మాణం బలోపేతం చేయడంలో భాగంగా చింతలపాలెం మండల పరిధిలోని తమ్మారం లో నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నట్టు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కనితి ప్రశాంత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ లో జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పుల ప్రదర్శన విజయవంతం చేయాలని అన్నారు, అనంతరం తమ్మరం గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి గోపయ్య మాదిగ, ఉపాధ్యక్షులు ఆలూరి లక్ష్మణ్ మాదిగ, ప్రధాన కార్యదర్శి బట్టు పుల్లయ్య మాదిగ, అధికార ప్రతినిధి బండారు బుజ్జిబాబు మాదిగ, ప్రచార కార్యదర్శి మేళ్లచెరువు వెంకటరత్నం మాదిగ, సహాయ కార్యదర్శి దాసరి ఏసుభూ మాదిగను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతల రామారావు మాదిగ బుర్ర వినోద్ కుమార్ మాదిగ, ఏలేటి బ్రహ్మం మాదిగ, చిన్నపంగు రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# పథకాల అమలులో మాట తప్పం.....! మడమ తిప్పం...!!





**– ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

**– సబ్ కలెక్టర్ తో కలిసి నియోజకవర్గంలో పథకాల పంపిణీ కి శ్రీకారం**

**– మొదటి రోజు సుమారు 3500 మంది లబ్ధిదారులకు పథకాల పంపిణీ**

**– రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసిన ప్రతిపక్షాలకు కాంగ్రెస్ను విమర్శించే హక్కు లేదు**

*దామరచర్ల , జనవరి 26,( ప్రజాజ్యోతి ):*
రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదింటికి పథకాలను అమలు చేస్తుందని, ఈ అంశంలో మాట తప్పేది మడమ తిప్పేది ఉండదని అన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ అర్ ). గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల అమలు ను నియోజకవర్గం లో శ్రీకారం చుట్టారు. సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తో కలిసి ముందుగా అడవిదేవులపల్లి మండలంలోని ముది మాణిక్యం గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. అనంతరం దామరచర్ల మండలంలోని రాజగట్టు గ్రామంలో, మిర్యాలగూడ మండలంలోని రుద్రారం గ్రామం, వేములపల్లి మండలంలోని అన్నపురెడ్డిగూడెం గ్రామాలలో ఎంపికైన సుమారు 3500 మంది లబ్ధిదారులకు పలు పథకాల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించింది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోనే ప్రజా ప్రభుత్వం చేతల ప్రభుత్వంగా, ప్రజా ప్రభుత్వంగా కొనసాగుతుంది అని చెప్పటానికి ఈ సంక్షేమ పథకాలే నిదర్శనం అన్నారు. గత పదిహేళ్లుగా తెలంగాణలో గత ప్రభుత్వం చేయలేని పనిని సంవత్సరం కాలంలోనే కాంగ్రెస్ చేసి చూపించిందన్నారు. రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, పేదల సంక్షేమాన్ని పట్టించుకోని ప్రతిపక్ష నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదన్నారు. తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేయటం మంచి పద్ధతి కాదన్నారు. లబ్ధిదారుల లిస్టులో పేరు రాని వాళ్ళు ఆందోళన పడొద్దన్నారు. పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, రాని వాళ్ళు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహసిల్దార్లు జవహర్లాల్, కే హరిబాబు, సురేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవం



*సంస్థాన్ నారాయణపురం, జనవరి 26, (ప్రజాజ్యోతి ):*
సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ ఎం కృష్ణ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రమోద్ కుమార్, పోలీస్ స్టేషన్లో ఎస్సై జగన్, మండల కాంగ్రెస్ కమిటీ కార్యాలయం ముందు అధ్యక్షుడు కరెంటోత్ శ్రీనివాస్ నాయక్, బిజెపి కార్యాలయం ముందు మండల అధ్యక్షుడు సర్వి రాజు గౌడ్, టిఆర్ఎస్ కార్యాలయం ముందు అధ్యక్షుడు నర్రి నరసింహ, జాతీయ జెండాలను ఎగరవేశారు. పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, కళాశాలలో ప్రిన్సిపాల్ లు, అంగన్వాడీ కేంద్రాలలో టీచర్లు, సహకార సంఘాలు, కుల సంఘాలు, యువజన సంఘాల వద్ద సంగాల అధ్యక్షులు, జాతీయ నాయకుల విగ్రహాల ముందు జాతీయ జెండాలను ఎగరవేశారు. విద్యార్థులకు క్రీడా పోటీలు పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. జాతీయ జెండాలను విద్యార్థులు చేత పట్టుకొని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు



*రామన్న పేట జనవరి 26 ప్రజా జ్యోతి.*
76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా యాదాద్రి ఆగ్రో ఎంప్లాయిస్ యూనియన్ రామన్నపేట ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది యూనియన్ అధ్యక్షులు దోసపాటి రాజు ఆధ్వర్యంలో ఘనంగా జండా ఆవిష్కరణ ఈ కార్యక్రమంలో డీలర్స్ మరియు అధ్యక్షులు ఎలుగు రామకృష్ణ, దుపెల్లి నాగయ్య, ఉపాధ్యక్షుల బత్తుల రమేష్, కన్నెబోయిన నరేష్, ప్రధాన కార్యదర్శి బెజ్జంకి శివకుమార్, కార్యదర్శి మచ్చ గోపాల్, కోశాధికారి ఓరిగంటి శంకర్, ప్రచార కార్యదర్శి సోమనబోయిన మహేష్ ,మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



*నార్కట్ పల్లి జనవరి 26 ( ప్రజా జ్యోతి ):*
భారతీయ జనతా నార్కట్ పల్లి మండలం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం 76వ భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కొరివి శంకర్ మాట్లాడుతూ. నార్కట్పల్లి మండల ప్రజలకు, గ్రామ ప్రజలకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకొని వారి ఆదర్శాలకు పునరా అంకితం కావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభాతృత్వం గొప్ప ఆదర్శలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మునుకుంట్ల గణేష్, నడింపల్లి శ్రావణ్ కుమార్, మేడ బోయిన శ్రీనివాస్, వడ్డే గోని రామలింగం, నల్లగొండ నాగరాజు, నోముల నాగరాజు, ఏర్పుల పరమేష్, పనస ఉపేందర్, పాలకూరి రమేష్, రావుల తిరుమలేష్, లింగాల రమేష్, బోడ ప్రవీణ్, కట్ట ప్రవీణ్, గట్టిగుండ్ల శివకుమార్, సంతోష పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



*హాలియా,జనవరి26 (ప్రజా జ్యోతి )*
హాలియా మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మలిగిరెడ్డి లింగారెడ్డి,కాకునూరి నారాయణ గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి,చింతల చంద్రారెడ్డి,టౌన్ అధ్యక్షుడు వేంపటి శ్రీనివాస్, జూపల్లి శ్రీనివాస్,గౌని రాజా రమేష్ యాదవ్,పిల్లి ఆంజనేయులు, తక్కెలపల్లి సైదులు,ప్రసాద్ నాయక్,డైరెక్టర్లు గౌస్,రఘుపతి రెడ్డి,ఈదయ,మోనంగి వెంకటేశ్వర్లు,రమణారెడ్డి,మజహార్ మోహినుద్దీన్,పాండు నాయక్, నేర్లటి వెంకట్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు భానుచందర్ రెడ్డి,పోదిల కృష్ణ, నామిని సుధాకర్,బాబుద్దీన్, నకిరేకంటి సైదులు మాదిగ,కూన్ రెడ్డి కృష్ణారెడ్డి,చెరుపల్లి ముత్యాలు, సత్యనారాయణ రెడ్డి,రంజిత్,పోశం వెంకట్ రెడ్డి,చల్ల మట్టా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాతృశ్రీ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

*చింతపల్లి జనవరి 26 (ప్రజాజ్యోతి )*



చింతపల్లి మండల కేంద్రంలో ఉన్న మాతృశ్రీ పాఠశాలలో 76వ ఘన తంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాలలోని విద్యార్థి, విద్యార్థులకు స్వాతంత్ర సమరయోధుల వేషధారణ వేయడంతో పాటు సంస్కృతి కార్యక్రమం నిర్వహించడంతో పాఠశాలలోని పండగ వాతావరణం నెల్కొంది.ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు.గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారూ.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంజన్ గౌడ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డెక్కన్ సిమెంట్స్ కర్మాగారంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవాలు



*పాలక వీడు, జనవరి26( ప్రజా జ్యోతి ):*
సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం భవానిపురం డెక్కన్ సిమెంట్స్ కర్మాగారంలో 76వ గణతంత్ర దినోత్సవం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు, చీఫ్ జనరల్ మేనేజర్ నాగమల్లేశ్వరరావు, కంపెనీ సీనియర్ ఉద్యోగి సురేష్ బాబు మెకానికల్ డిపార్ట్మెంట్ లు సంయుక్తంగా జెండా ఎగరవేసి కంపెనీ కార్మికులు, స్టాఫ్,డి సి ఎల్ ఉపాధ్యాయులు, సెక్యూరిటీ సిబ్బందితో కలిసి ముక్తకంఠంతో జాతీయ గీతాలాపన చేశా రు. ఈ సందర్భంగా సంస్థ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు, నాగమల్లేశ్వరరావు లు మాట్లాడుతూ బ్రిటీష్ వారిని తరిమి కొట్టి సాధించుకున్న స్వాతంత్ర్యానికి మహోన్నత రూపంగా పటిష్టమైన రాజ్యాంగాన్ని రూపకల్పన చేసుకుని కుల,మత, భాష, వర్గ, ప్రాంతాలకు అతీతంగా అఖండ భారత దేశ స్ఫూర్తిని అనుక్షణం ప్రతి భారతీయుడు హృదయాల్లో నిలిపేలా ప్రతి సంవత్సరం జనవరి 26వ తేదీన జరుపుకునే యావత్ దేశ ఐకమత్య స్వరూపమే ఈ గణతంత్ర దినోత్సవం అని తెలియజేశారు. ఈ సందర్భంగా డెక్కన్ సిమెంట్ స్కూల్ విద్యార్థులచే ప్రదర్శించబడిన దేశభక్తి సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం,క్రమశిక్షణతో ఉద్యోగ విధి నిర్వహణ లో ప్రతిభ చూపిన ఉద్యోగులకు, సెక్యూరిటీ వారికి, డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ యాజమాన్యం తరపున ప్రోత్సాహకాలు అందించి అందరికీ స్వీట్ పంపిణీ చేశారు.

## రాజపేటలో భగీరథ పైపు పగిలి వృధాగా పోతున్న నీరు

*రాజాపేట, జనవరి 26 (ప్రజా జ్యోతి)*



రాజపేట మండల కేంద్రంలోని భారత్ పెట్రోల్ పంపు సమీపంలో మిషన్ భగీరథ నీటి పైపు పగిలి వృధాగా నీరు పోవడంతో పాటు ప్రయాణికులకు ప్రజలకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి. ఆదివారం ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు చెప్పినప్పటికీ స్పందించడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రజలకు ఇచ్చిన మాట కోసం ఒక్కొక్క హామీని నేరవేస్తున్నాం
- అప్పటి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చిన్న బిన్నం చేసింది
- అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

*చౌటుప్పల్ జనవరి 26 ( ప్రజా జ్యోతి )*

పేద ప్రజలకు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం మని మునుగోడు కోమటిరెడ్డి రెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మసీదు గూడెంలో గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వుల పత్రాలను అందజేసి మాట్లాడారు..అప్పటి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చిన్న బిన్నం చేసిందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట కోసం.మీ ఆశీర్వాదంతో ఒక్కొక్క హామీని నెరవేర్చుకుంటూ వస్తున్నామన్నారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇస్తామని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు కట్టిస్తానని చెప్పి మోసం చూసిందని ఆరోపించారు. కొత్త రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియ ఎవరు కూడా అధైర్య పడవద్దు అందరికీ పథకాలు అందుతాయన్నారు. 2014 ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇచ్చింది.. మళ్లీ ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇస్తుందని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి, మాట నిలబెట్టుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం రాత్రింబవళ్లు కష్టపడుతుందన్నారు. ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందించాల్సిన బాధ్యత శాసనసభ్యుడిగా తన పైన ఉందన్నారు. అరమైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలనుతాయని గ్రామ ప్రజలకు భరోసనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి, చౌటుప్పల్ మండలం ప్రత్యేక అధికారి రవీందర్, ఎమ్మార్వో హరికృష్ణ, ఎంపీడీవో సందీప్ కుమార్, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, ఆర్ఐలు బానాలా రామిరెడ్డి, సుధాకర్ రావు, పంచాయతీ కార్యదర్శి కావ్య, మర్రి వంశీధర్ రెడ్డి, మర్రి మల్లికార్జున్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సూరి భూపాల్ రెడ్డి, పల్సం సాయి గౌడ్, కాటేపల్లి నవీన్ గౌడ్, దొంతరబోని వెంకటేష్, తోట లింగస్వామి, చెక్క పరమేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న జస్వంత్.

**సాగునీరు ఇచ్చేవరకు పోరాటమాగదు......**



*రాజపేట, జనవరి 26 (ప్రజాజ్యోతి)*

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని అప్పటివరకు రాజపేట మండల రైతు జేఏసీ ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతూనే ఉంటాయని, కాళేశ్వరం 15వ, ప్యాకేజీ ద్వారా రాజపేట మండలానికి సాగునీరు అందే వరకు రైతుల పక్షాన జెఎసి ఉంటుందని మండల అధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్ స్పష్టం చేశారు. ఆదివారం రాజపేట మండల కేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహంకు వినతి పత్రం అందజేసిన అనంతరం రాజపేట మండల రైతు జేఏసీ గౌరవ అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్, అధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్, టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మాజీ పాల సొసైటీ చైర్మన్ గాండ్ల నర్సింగరావులు రైతులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపి మాట్లాడారు. నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి పలువు మద్దతు పలికారు.

## నాలుగు పథకాల ఎంపిక గ్రామంగా బూరుపల్లి

**రూ. మూడు కోట్ల విలువైన పథకాలు 518 మందికు అమలు**

**పండుగ వాతావరణం లో సాగిన కార్యక్రమం**

*రాజాపేట, జనవరి 26 (ప్రజా జ్యోతి)*




ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలు అమలు రాజపేట మండలం బూరుపల్లి గ్రామంలో చేపట్టి లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో పచ్చని తోరణాలు పూలమాలలు అలంకరించి ప్రత్యేకంగా టెంపుల్ వేసి పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని చేపట్టారు. మొదటగా ముఖ్యమంత్రి సందేశం వినిపించి, అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్ మాట్లాడుతూ నాలుగు పథకాల ఎంపిక నిరంతర ప్రక్రియని మిగిలిన వారిని కూడా విడతలుగా మంజూరి అవుతాయని అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. ప్రత్యేక అధికారి జినుకల శ్యాంసుందర్ తహసిల్దార్ దామోదర్ ఎంపీ ఓ ఆవుల కిషన్ ఎంపీడీవో నాగవేణి ఏవో పద్మజ లు వివరాలు చెబుతూ గ్రామంలో కొత్తగా 387 మంది కి రైతు భరోసా, 17 మందికి ఆత్మీయ భరోసా, 67 మందికి కొత్త రేషన్ కార్డులు, పేర్ల నమోదు, నలవేడు మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి అయ్యాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి చైతన్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా పలువురికి సన్మానం చేసి కృతజ్ఞతలు చెప్పారు. పండుగ వాతావరణంలో కార్యక్రమం జరిగినందుకు సంతోషం వ్యక్తం చేశారు.

## గడికోటలో జెండా ఎగరవేస్తున్న ఆర్కియాలజీ సభ్యులు అశోక్ గౌడ్.

*రాజపేట, జనవరి 26 (ప్రజా జ్యోతి)*



గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం రాజపేట మండల కేంద్రంలో రెండు జెండావిష్కరణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వామి వివేకానంద విగ్రహం వద్ద రాక్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించబడగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఎస్సై అనిల్ కుమార్ చేతుల మీదుగా జరిగింది. చారిత్రాత్మక రాజావారి గడికోటలో బురుజు గోడపై జాతీయ జెండాను ఆర్కియాలజీ సభ్యులు అశోక్ గౌడ్ ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలు నాయకులు పలువురు ప్రముఖులు, ఉద్యోగులు ఉపాధ్యాయులు ప్రజలు జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెల్లంకిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుక

*రామన్న పేట జనవరి 26 ప్రజా జ్యోతి*



రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద స్పెషల్ ఆఫీసర్ మోహన్ ఆధ్వర్యంలో 76వ భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మండల ప్రజలకు, గ్రామ ప్రజలకు 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని వివరించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహనికి పూలమాలలేసి జండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రవ్వ అనసూయ, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పున్న వెంకటేశం, కార్యదర్శి పిట్ట మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఈడం శ్రీనివాస్, ఎడ్ల నరేందర్ రెడ్డి, ఈసం ప్రభాకర్ రెడ్డి, పోచబోయిన మహేందర్ , యు ఐ యాదవ్, బుడ్డ బిక్షం, గంట కరుణాకర్ రెడ్డి, వరికుప్పల కాశీరాం, మంగ శ్రీశైలం, బుడ్డ పాండు,జింక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా గణతంత్ర వేడుకలు

**ముఖ్య అతిధిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**

*భువనగిరి, జనవరి 26 (ప్రజాజ్యోతి)*



యాదాద్రి, భువనగిరి జిల్లా కార్యాలయంలో ని,బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన జిల్లా అధ్యక్షులు కంచర్ల రామ కృష్ణారెడ్డి,అనంతరం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం రచించిన గొప్ప మేధావి డా,బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అందరు పని చేయాలనీ అన్నారు.అదే విధంగా,రాజ్యాంగం పై ప్రమాణం చేసిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అన్ని అబద్దాలు మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం లో విఫలమయ్యారని పథకాల గురించి ప్రశ్నిస్తే ఓర్వలేక దాడులకు ఉసి గొల్పు తున్నారని కల్లూరి అన్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందేవరకు పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో రామచంద్రారెడ్డి, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ మండల,అధ్యక్షులు జనగాం పాండు మైనారిటీ నాయకులు ఖాజా అజీమోద్దీన్,ఎండీ ఇస్మాయిల్,ఎండీ అంజద్ ఎండీ రహీం,ఎండీ ముజీబ్ ఎండీ అమీర్ అలీ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హ్వులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు - మండల ప్రత్యేక అధికారి వై శ్రీనివాస్ రెడ్డి

**పైలట్ ప్రాజెక్టుగా వజినేపల్లి**

*చింతలపాలెం జనవరి 26 (ప్రజా జ్యోతి) :*



అర్హులైన ప్రతి పేద వారికి తెలంగాణ ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తామని మండల ప్రత్యేక అధికారి వై శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన నాలుగు పథకాల అమలులో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా చింతలపాలెం మండలంలో వజినేపల్లి గ్రామంలో ఆదివారం అర్హులైన లబ్ధిదారులకు దృవీకరణ పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన లో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని అన్నారు. నూతన రేషన్ కార్డు లు 199, ఇందిరమ్మ ఇళ్లు 93, ఆత్మీయ భరోసా 81, రైతు భరోసా ద్వారా 565 లబ్ధిదారులకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేందర్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ భూపాల్ రెడ్డి, వ్యవసాయ అధికారి శశాంక్, ఏపీవో జ్యోతి, పంచాయతీ కార్యదర్శి డి శ్రీకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి, మండల స్థాయి, గ్రామ స్థాయి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పైలట్ ప్రాజెక్ట్ కు ఎంపికైన లక్కవరం గ్రామం



అనంతగిరి జనవరి 26( ప్రజా జ్యోతి )

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నాలుగు సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు ప్రకటించి వారికి మండలాధికారులు అందించారు. ఈనెల 21 నుండి 24 వరకు అనంతగిరి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గ్రామ సభలను ఏర్పాటు చేసి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులతోపాటు, లిస్టులో పేరు రాని వారి సైతం మరలా దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిదని అన్నారు. ప్రభుత్వం ప్రకటించినట్లుగా గణతంత్ర దినోత్సవం రోజున నాలుగు సంక్షేమ పథకాల అర్హుల జాబితాను ప్రకటించేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలోని లక్కవరం గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఈ ఎంపిక చేసిన గ్రామంలో సంబంధిత పంచాయతీ కార్యదర్శుల సహాయంతో శనివారం సాయంత్రం సర్వే చేసి ప్రతి ఒక్కరికి పూర్తిస్థాయిలో పథకాలు అందేలాగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.పైలెట్ ప్రాజెక్టు గ్రామాన్ని తీర్చిదిద్దేందుకు సహకారాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసు, తహసిల్దార్ హిమబిందు, ఎంపీడీవో షేక్ సుష్మ, వ్యవసాయ అధికారి సతీష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో పేదవాడికి ఎలాంటి ఆపదా రానివ్వం

### దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్



మల్లేపల్లి,జనవరి 26, (ప్రజా జ్యోతి ):

మండల పరిధిలోని చెన్నంనేనిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల మరియు రేషన్ కార్డుల పథకాలను దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ ప్రారంభించి, అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భూమిలేని నిరుపేద కూలీలకు ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులపాటు పనిచేసిన వారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని,తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన ఈ పథకాలు పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణా రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,మాజీ ఎంపీపీ రేఖా శ్రీధర్ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు,మాజీ జడ్పీటీసీ సలహాదారుడు యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరి కి ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు

నాగారం జనవరి 26 ప్రజా జ్యోతి.



మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న అనంతుల మహేశ్వరి ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు కు ఎంపికయ్యారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం ను పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ చేతుల మీదు గా ప్రశంస పత్రం అందుకున్నారు. రెవెన్యూ శాఖలో తను చేసిన సేవకు గు ర్తింపుగా ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు దక్కిందని తాసిల్దార్ బ్రహ్మయ్య తెలిపా రు. ప్రజాసేవలో ముందున్న వారికి తప్పక గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు.

# గాంధీజీలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### రెపరెపలాడిన జాతీయ పతాకం

### వివిధ వేషధారణలో అలరించిన చిన్నారులు

నాంపల్లి,జనవరి,26 (ప్రజా జ్యోతి ):



మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ విద్యాలయంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మా గాంధీ భరతమాత చిత్రపటాలకు పూలమాలలు వేసి, అనంతరం జాతీయ పతాకం ఆవిష్కరించి, జనగణమన గీతాలాపన చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో విద్యార్థులు వివిధ సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. స్థానికులు, తల్లిదండ్రులు ఆసక్తిగా తిలకించారు. ఆయన మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ పరిషత్తు ఆమోదించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు రెండు సంవత్సరాల 11 నెలల, 18 రోజులు నిర్విరామంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించారని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు గౌరవించి వాటిని ఆచరించాలని విద్యార్థులకు సూచించారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ వెంకటేశ్వర్లు, రామేశ్వరి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





అనంతగిరి జనవరి 26( ప్రజా జ్యోతి )

మండల కేంద్రంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను తాహసిల్దార్ కార్యాలయంలోను ఎంపీడీవో కార్యాలయంలోను పోలీస్ స్టేషన్ లోను వ్యవసాయ అధికారి కార్యాలయం పాటు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో అధికారులు ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు.స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింస,శాంతి, సంఘీభావం,సార్వత్రిక సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నారన్నారు.రాజ్యంగా సృష్టికర్త అంబేద్కర్ స్ఫూర్తితో దేశ ఐక్యతను చాటుతూ ప్రతి ఒక్కరు గణతంత్ర వేడుకలను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్,ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా రేపరెపలాడిన మువ్వన్నెల జెండా...!

### ఘనంగా 76వ, గణతంత్ర దినోత్సవం

మిర్యాలగూడ,జనవరి 26, ( ప్రజాజ్యోతి ):



మిర్యాలగూడ డివిజన్ లో 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాలు, ప్రైవేటు సం స్థలలో జాతీయ జెండాను ఎగరవేశారు. జాతీయ గీతాల పని చేశారు. స్థా నిక కోర్టు సముదాయం లో ఐదో అదనపు జిల్లా జడ్జి జి. వేణు, పోలీసు సబ్ డివిజన్ ఆఫీస్ లో డిఎస్పి రాజశేఖర్ రాజు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, మున్సిపాలిటీ లో కమిషనర్ ఎండీ.యూసుఫ్, మండల పరిషత్ లో ఎంపిడిఓ శేషగిరిశర్మ, వ్యవసాయశాఖ డివిజన్ లో ఎడిఎ దేవ్ సింగ్, పశువైద్యశాలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్ రావు, ప్రభుత్వ ఏరి యా ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. శ్రీనివాస్, వైద్యారోగ్య శాఖ డివిషన్లో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ గీతావాణి , ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు లో పిఓ రేఖల మమత, విద్యుత్ డివిషన్లో డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస్ సుధీర్ కు మార్, ప్రభుత్వ కెఎన్ఎం డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ భీమార్జునరెడ్డి, బిఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నల్లమోతు భాస్క ర్ రావులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. మిఠాయిలు పంపిణీ చేశారు.

## మెగా రక్తదాన శిబిరం



గరిడేపల్లి,జనవరి 26(ప్రజా జ్యోతి ):

మెగా రక్తదాన శిబిరాన్ని గరిడేపల్లి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆదివారం 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తల సేమియా పిల్లల కోసం తల సేమియా సికిల్ సెల్ సొసైటీ ఖమ్మం వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. పలువురు బ్లడ్ డోనర్స్ సహకారంతో 60 బ్లడ్ శాంపిల్స్ స్వీకరించి వారికి ఫ్రూట్స్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన నాయకులకు,గ్రామ పెద్దలకు,యూత్ సభ్యులకు,సికిల్ సొసైటీ వారికి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై చలికంటి నరేష్, మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ మండెల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి,జై భీమ్ షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి రవి,సీనియర్ పాత్రికేయుడు బరిగల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మన అమ్మ హాస్పిటల్ లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

సూర్యా పేట జిల్లా ప్రతినిధి జనవరి 26(ప్రజాజ్యోతి ):



సూర్యాపేట జిల్లా కేం ద్రంలోని మన అమ్మ ఆసుపత్రి ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆస్పత్రి వద్ద మన అమ్మ ఆస్పత్రి ఆర్థోపెడిక్ ప్రముఖ వైద్యులు డాక్టర్ సుధీర్ కుమార్ జాతీయ జెండాను ఆదివారం ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ భారతమాత, రాజ్యాంగం గొప్పతనం,కుల మతాల కతీతంగా,రాజ్యాంగం ఏర్పాటు లో రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశేషమైన కృషి ప్రపంచానికే స్ఫూర్తిదాతగా నిలిచాడని కొనియాడారు.పౌరునిగా దేశం పట్ల ప్రతి ఒక్కరు బాధ్యత కలిగి ఉండాలని,కుటుంబ విలువను కాపాడుతూ,పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతూ ప్లాస్టిక్ నిషేదానికి కృషి చేయాలని తెలిపారు.స్వదేశీ ఉత్పత్తులు,వినియోగంపై అవగాహన కల్పించారు.ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటు హక్కు ఆవశ్యకతపై శనివారం ప్రజాస్వామ్య వ్యవస్థ లో ప్రతి ఒక్కరు ఓటు హ క్కు ను వినియోగించుకోవాలని మన అమ్మ ఆస్పత్రిలో పని చేసే సిబ్బందికి ఓ టింగ్ ప్రక్రియపై ఏర్పాటు చేసిన ఎన్నికలో ఎన్నికల్లో పాల్గొని గెలుపొందిన మ న అమ్మ ఆస్పత్రి సిబ్బంది సంధ్య,రమేష్,నాగు,నాగమణి,లింగస్వామి,లకు బ హుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సృజన్, రాజేష్, శివ,రామన్న, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నాడు స్వాతంత్ర్య ఫలాలను...
# నేడు ప్రజాపాలనను అందించేది కాంగ్రెస్సే

– గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

*మిర్యాలగూడ, జనవరి 26, ( ప్రజాజ్యోతి ):*







నాడు భారతదేశానికి స్వాతంత్రాన్ని తీసుకువచ్చేందుకు,నేడు అప్పుల కుప్పగా మారిన రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపించేందుకు కాంగ్రెస్ చేసిన, చేస్తున్న కృషి సాటిలేనిదని ఎమ్మెల్యే బిఎల్ఆర్ అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం పట్టణంలోని పలుచోట్ల జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన ఆయన, అనంతరం పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ తో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలిసి జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో భాగంగా నేటినుండి ప్రభుత్వం పేదలకు రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లాంటి పథకాలు అమలు చేయటానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ పథకాలతో పేద ప్రజల అభివృద్ధి ఎంతో జరుగుతుందన్నారు. కాంగ్రెస్ అంటేనే ప్రజా సంక్షేమం అని మరో సారి రుజువైందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు

# ప్రజలంతా అంకితభావం, దేశం పట్ల గౌరవం కలిగి ఉండాలి

## ఎంపిపి గోపాల్

*పాలక వీడు, జనవరి 26(ప్రజా జ్యోతి ):*




ఆదివారం రోజున పాలకవీడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇంమూరి కాటయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మండల పరిషత్ అధ్యక్షులు భూక్యా గోపాల్ పాలకవీడు గ్రామానికి చెందిన ప్రముఖులు, నేరేడుచర్ల 12వ వార్డు కౌన్సిలర్ బైరెడ్డి జితేందర్ రెడ్డి, పాలకు వీడు మాజీ ఎంపీటీసీ మీసాల ఉపేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఇంజమూరు కాటయ్య మాట్లాడుతూ భారతదేశం 1947 లోస్వాతంత్రం సంపాదించుకున్న తర్వాత మనల్ని మనం పరిపాలించుకోవడం కోసం భారత స్వాతంత్ర పోరాట యోధులతో ఒక సుదీర్ఘమైన కమిటీని ఏర్పరచి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల కాలం శ్రమించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో అనేక దేశాల్లో పర్యటించి ప్రపంచంలోనే పటిష్టమైన అతి పెద్దదైన లిఖిత రాజ్యాంగాన్ని భారత ప్రజలకు అందించిన మహనీయులు. 1950 జనవరి 26 నుండి దానిని అమల్లోకి తీసుకురావడం జరిగింది. భారత రాజ్యాంగం సుదీర్ఘమైనది, దృఢమైనది ఈ దేశంలో ఉన్న ప్రజలందరికీ కుల మత వర్గ ప్రాంత భాష తారతమ్యాలు లేకుండా సమాన హక్కులను ప్రసాదించిన రాజ్యాంగం అన్ని రకాల స్వేచ్ఛలను కాపాడుతూ ఈ దేశంలో ఉన్న పౌరులకు రక్షణగా ఉంటుంది దానిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య గోపాల్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి క్రమశిక్షణ అంకితభావం దేశం పట్ల గౌరవంతో మెలగాలని వ్యక్తిగత అభివృద్ధి దేశ అభివృద్ధి అని పేర్కొనడం జరిగింది. బైరెడ్డి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనందరికీ దైవ గ్రంథాలతో సమానమని ప్రతి ఒక్కరూ మన హక్కులను, బాధ్యతలను తెలుసుకొని మసులుకోవాలని రాజ్యాంగ ఆధారంగా ప్రతి పౌరునికి ప్రసాదించబడిన బాధ్యతలను హక్కులను స్వేచ్ఛగా జాగ్రత్తగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. మాజీ ఎంపిటిసి మీసాల ఉపేందర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘమైనది అటువంటి రాజ్యాంగం వేరొక ఏ దేశానికి లేదని రాజ్యాంగం ప్రకారం మనందరం అన్ని రకాల హక్కులను పొంది విద్యా హక్కుని వినియోగించుకొని భావి భారత పౌరులు అయిన మీరందరూ అభివృద్ధి సాధించాలని అభిలషించారు గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి 8000 రూపాయల విలువైన బహుమతులను బైరెడ్డి జితేందర్ రెడ్డి అందించారు. గతంలో ఆగస్టు 15 సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో కూడా గెలుపొందిన వారికి పదివేల రూపాయల విలువైన బహుమతులను అందజేసిన విషయం తెలిసిందే...జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలకు వీడులో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు.ఎర్రగుంట్ల నరసయ్య, చంద్రయ్య తెలియపరిచారు.పాఠశాలలో మంచినీటి ఇబ్బందిని గమనించిన పాఠశాల పూర్వ విద్యార్థి అగ్నిమాపక శాఖ అధికారి అయిన సజ్జాపురం గ్రామానికి చెందిన వై.సైదులు తన సొంత ఖర్చులతో బోర్ వేయించగా పాఠశాల పూర్వ విద్యార్థులైన సైదిరెడ్డి, నర్సయ్య,చంద్రయ్య మొదలైన వారు తమ సొంత ఖర్చులతో మోటార్ పంపులు ఇప్పించి పాఠశాలలో నీటి వసతి కల్పించిన విషయం గుర్తు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య మాట్లాడుతూ దాతల సహకారంతో పాఠశాలను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తామని పాఠశాల యొక్క వసతులను మెరుగుపరచడానికి ప్రభుత్వం తోపాటు సమాజం నుంచి కూడా తమ సహకారం తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న జితేందర్ రెడ్డి,భూక్య గోపాల్, ఉపేందర్,నరసయ్య, చంద్రయ్య ల ను పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాలతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్వప్న, సైదులు,శ్రీనివాసరెడ్డి, నరేష్, నాగేశ్వరరావు,కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ మంగ్తానాయక్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు హక్కుల తో పాటు బాధ్యతలను గుర్తించాలి



*నార్కట్ పల్లి జనవరి 26( ప్రజా జ్యోతి ):*

భారతదేశ పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రక్షణ, రిజర్వేషన్ పవిత్ర అవకాశాలను సద్వినియోగం చేసుకొని బాధ్యత గల పౌరుడిగా ఎదగాలని జనగణమన ఉత్సవ సమితి నార్కట్ పల్లి అధ్యక్షులు కన్నెబోయిన నర్సింహ పేర్కొన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనగణమన సంస్థ ద్వారా నల్గొండ చౌరస్తాలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జండా ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు చేసినప్పుడే ప్రజాస్వామ్యం పరిడవిల్లుతుందన్నారు. పౌరుల హక్కులను కాల రాయడం రాజ్యాంగ ఉల్లంఘన కిందికే వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి నోముల నాగరాజు, కోశాధికారి గూడూరు అంజిరెడ్డి, నాయకులు పాల్వాయి భాస్కరరావు, పల్లెర్ల నాగరాజు, బండారు రమేష్, నడింపల్లి శ్రవణ్, పాలకూరి రమేష్, బొల్లెద్దు రామలింగం, ప్రవీణ్, శివ, అశోక్, రాజేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



*నాగారం జనవరి 26 ప్రజా జ్యోతి*

నాగారం మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బ్రహ్మయ్య పోలీస్ స్టేషన్లో సిఐ రఘువీర్ రెడ్డి ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో ఇరిగేషన్ డి ఈ పిచ్చయ్య పంచాయతీరాజ్ కార్యాలయంలో పంచాయతీరాజ్ డిఇ బాబురావు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మారయ్య వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో కృష్ణకాంత్ సబ్ స్టేషన్ లో ఏఈ మహేంద్ర నాథ్ మహిళా సమైక్య కార్యాలయంలో ఏపిఎం శోభ రాణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హర్షవర్ధన్ పశు వైద్యశాలలో వెటర్నరీ డాక్టర్ రవి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1950 జనవరి 26 భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది అని అన్నారు. ఈ రోజుని గణతంత్ర దినోత్సవం గా జరుపుకోవడం గర్వించదగ్గ విషయమని అన్నారు. భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అహర్నిశలు శ్రమించి రాశారని అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం నేడు దేశానికి దీక్సూచి మారిందని అన్నారు. భారత రాజ్యాంగం గురించి ప్రతి ఒక్క పౌరుడు తప్పక తెలుసుకోవాలని సూచించారు.

# ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలి

*నాగారం జనవరి 26 ప్రజా జ్యోతి.*

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నాగారం మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా విద్యాశాఖ అధికారి కె.అశోక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మాపురం గ్రామంలో రైతు భరోసా కు 572 మంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 12 మంది లబ్ధిదారులను 69 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను 115 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైనట్టు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బ్రహ్మయ్య ఎంపీడీవో మారయ్య గ్రామ స్పెషల్ ఆఫీసర్ చందన ఏవో కృష్ణ కాంత్ ఎం పి ఎస్ ఓ చింతమల రమేష్ పంచాయతీ కార్యదర్శి గోపి తదితరులు పాల్గొన్నారు.